
RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8


సంచిక (Issue) : 294 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 08, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన



దేశపతి శ్రీనివాస్ పేరును ఖరారు చేసిన కెసిఆర్

హైదరాబాద్,మార్చి 7(ప్రజామంటలు): బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తమ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రక టించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్ కుమార్, చల్లా వెంకట్రామిరెడ్డిపేర్లను సీఎం ఖరారు చేశారు. ఈ నెల 9వ తేదీన నామినేషన్లు దాఖలు చేయాలని ఆ ముగ్గురు అభ్యర్థులకు కేసీఆర్ సూచించారు. నామినేషన్ల దాఖలుకు సంబంధించిన ఏర్పాట్లు చూసుకోవాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పల్లా రాజేశ్వర్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

కాగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, గవర్నర్ ద్వారా నామినేట్ అయ్యే ఇద్దరి పేర్లను కేబినెట్ సమావేశం తర్వాత ప్రకటించనున్నారు.



## వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే..

- పెట్టుబడులకు అనుకూల వాతావరణం
- సిఐఐ సదస్సులో వెల్లడించిన మంత్రికెటిఆర్
- మళ్లీ అధికారం మాదే..అన్న మంత్రి

హైదరాబాద్, మార్చి 7 (ప్రజామంటలు): వ్యాపారులు, పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇటీవల బయో ఏషియా సదస్సు విజయవంతంగా నిర్వహించుకున్నాం ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని.. మరిన్ని సీఐఐ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. బేగంపేటలో ఏర్పాటు చేసిన సీఐఐ తెలంగాణ వార్షిక సమావేశానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడులకు రాష్ట్రంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలు హైదరాబాద్‌లో అతిపెద్ద ప్రాంగణాలు నెలకొల్పాయని.. 2013తో పోలిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు రెట్టింపయ్యాయన్నారు. 2030 నాటికి 250 బిలియన్ డాలర్లు సాధించాలనే లక్ష్యంతో ఉన్నామన్న కేటీఆర్.. లైఫ్‌సైన్స్‌తో పాటు టెక్నాలజీ రంగానికి హైదరాబాద్ అత్యుత్తమ వేదికగా మారిందని వ్యాఖ్యానించారు. 9 బిలియన్ టీకాలు హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని కేటీఆర్ వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తయ్యే టీకాల్లో 50 శాతం హైదరాబాద్‌లోనే తయారు అవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద స్టెంట్ తయారీ కేంద్రం మన డివైజెస్ పార్కులోనే

మిగతా... 2లో



## నారీశక్తిని చాటుతున్న మహిళా విజయాలు

- మహిళలను సమున్నతంగా గౌరవించుకుంటున్నాం
- సీఎం కేసీఆర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్,మార్చి 7(ప్రజామంటలు): సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురోగ మించిన నాడే దేశాభివృద్ధి సంపూర్ణమవుతుందని ముఖ్యమంత్రి కే చంద్ర శేఖర్‌రావు అన్నారు.స్త్రీ శక్తికి చాటే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అనే ఆర్యోక్తికి అనుగుణంగా సామాజిక విలువలను మరింతగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. పురుషుడితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకుంటూ విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వమైన విజయాలు నారీశక్తిని చాటుతున్నాయని సీఎం అన్నారు. మహిళాసాధికారతను సంపూర్ణంగా సాధిం చేందుకు, వారి గౌరవాన్ని పెంపొందిస్తూ, స్త్రీజనోద్ధరణెళి లక్ష్యంగా

మిగతా... 2లో

## మహిళా బిల్లుకు తొలగని అడ్డంకులు

### మెజార్టీ ఉన్నా పట్టింపు లేని ప్రధాని

### మూగనోము పట్టిన మహిళా ఎంపిలు







న్యూఢిల్లీ,మార్చి 7(ప్రజామంటలు): భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా గత రెండు దశాబ్దాలుగా మహిళా బిల్లు మాత్రం గట్టెక్కలేకపోతోంది. లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నా మోడీ ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకుని వచ్చే ప్రయత్నం చేయడం లేదు. మరో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోబోతున్న వేళ ప్రభుత్వాల, ప్రతిపక్షాల తీరు బాధ్యతా రహితంగా ఉంది. పార్లమెంటులో దీనిని గట్టెక్కించాలన్న భావన ఏ ఒక్కరిలోనూ కనిపించడం లేదు. గడచిన ఎనిమిదేళ్లుగా మహిళా బిల్లు కోసం దేశంలోని మహిళలు చకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నా దానికి మోక్షం కలిగించడం లేదు. బిజెపికి సంపూర్తణ మెజార్టీ ఉంటే తప్ప ఇది ముందుకు పడదన్న భావన తొలగిపోయింది. బిజెపిపైనా ఆశలు ఉడిగాయి. వారు కూడా మహిళా బిల్లును కోల్డ్ స్టోరేజీలో పడేశారు. మెజార్టీ ఉన్నా చిత్తశుద్ధి లేదని ప్రధాని మోడీ చాటుకున్నారు. దీంతో గత అది కోల్డ్ స్టోరేజిని దాటి రావడం లేదు. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనే చెప్పాలి. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వివక్షలపై స్పందించడం లేదు. త్వరలోనే మహిళల రిజర్వేషన్లపై ముందుకు సాగుతామన్న ఆకాంక్ష అలాగే ఉండిపోయింది. పాలనలో వారికి భాగస్వామ్యం కల్పించకుండా వారిని అణగదొక్కే కుట్రల్లో బిజెపి కూడా ముందే ఉంది. అన్ని రంగాల్లో

మిగతా... 2లో



## ప్రేమపేరుతో చదువులకు స్వస్తి

### తల్లిదండ్రులు ఆశయాలకు గండి

### నీహారిక తీరు కనువిప్పు కావాలి

హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): కొందరు అమ్మాయిలు కూడా తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను పక్కన పెట్టి మరీ బరితెగిస్తున్నారు. కళాశాలలకు వెళ్లేది చదువుకుని, జీవితం సార్థకం చేసుకుందామన్న లక్ష్యాన్ని పక్కన పెట్టి..అబ్బాయిల ప్రలోభాలకు లొంగిపోతున్నారు. చదువును పక్కన పెట్టేస్తున్నారు. ప్రేమ పేరుతో చట్టాపట్టా లేసుకుని తిరుగుతున్నారు. చివరకు జీవితాన్ని నరక ప్రాయం చేసుకుంటున్నారు. తాజాగా నవీన్ హత్య కేసులో అరెస్టయిన నీహారిక కూడా ఇప్పుడు ప్రేమ వలలో చిక్కుకుని హత్యకేసులో ఊచలు

మిగతా... 2లో

## కాబోయే ముఖ్యమంత్రి కెటిఆర్

### కెసిఆర్ తరవాత సమర్థనేత ఆయనే

### మరోమారు చర్చకు తెరతీసిన ఎర్రబెల్లి



వరంగల్,మార్చి7(ప్రజామంటలు): రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మాత్రమేనని మంత్రిఎరబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆరే సమర్థవంతమైన నాయకుడని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన మహిళా సహాయక సంఘాల సభ్యుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం తొర్రూరు పట్టణంలో జరిగే బహిరంగ సభకు మంత్రి కేటీఆర్ వస్తున్నట్టు పేర్కొన్నారు. కేటీఆర్ స్టబెక్టు ఉన్న వ్యక్తి అని, రాష్ట్రానికి ఎన్నో

మిగతా... 2లో



## బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంది ఎవరో?

- అందులో చేరిన ఎమ్మెల్యేలు ఎవరో
- రేవంత్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన బండి

కరీంనగర్,మార్చి7(ప్రజామంటలు): టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేసింది ఎవరని ప్రశ్నించారు. ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డే బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని అనలేదా అని నిలదీశారు. హోల్ సేల్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరలేదా అని రేవంత్‌ను బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్సే కలిసి పోటీ చేయబోతున్నా యని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే. బీఆర్ఎస్‌కు వేసినట్లేనని ప్రజలు భావిస్తున్నారన్నారు.

మిగతా... 2లో



## పెరుగుతున్న ఎండలు

- తగ్గుతున్న కూరగాయల దిగుబడులు

నిజామాబాద్,మార్చి7(ప్రజామంటలు): ఇన్నాళ్లు చలితో వణికిపోయిన జిల్లా వాసులను ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకోవడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ యేడు వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతల తీవ్రత ఈ స్థాయిలో ఉండడంతో జనాలు బెంబెలెత్తిపోతున్నారు. రోజుకురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు కూరగాయల ధరలు కూడా అ మాంతంగా పెరిగిపోతున్నాయి. గత మూడు నాలుగు రోజులుగా మార్కెట్‌లో అన్ని కూరగాయల ధరలు పెరిగి పోతున్నాయి. మండుతున్న ఎండలు కూరగాయల దిగుబడులపై ప్రభావం చూపుతున్నాయి. వేసవి కాలం ఇంకా ప్రారంభం కాక ముందే కూరగాయల ధరలు రెండింతలు కావడంపై కొనుగోలు దారులు ఆందోళనకు గురవుతున్నారు. సాధారణంగా జిల్లాలో మూడు కాలాలు అధికంగానే ప్రభావాన్ని చూపుతాయి. గత వారం రోజులుగా జిల్లాలో ఎండలు తీవ్రత పెరగడంతో జనం బెంబేలెత్తుతున్నారు. జిల్లాలో ముదురుతున్న ఎండలు,

మిగతా... 2లో



## వైభవంగా యోగానందుని తెప్పోత్సవం

### రామ కిష్టయ్య సంగన భట్ల...

ధర్మపురి మార్చి 07 ( ప్రజామంటలు): ప్రసిద్ధ ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న లక్ష్మీ నఅసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం సాయంత్రం నుండి రాత్రి వరకు బ్రహ్మ పుష్కరిణిలో నిర్వహించిన శ్రీయోగానంద నరసింహుని తెప్పోత్సవ, డోలోత్సవ కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. ఏటా సాయంత్రం నిర్వహించే స్వామి వారి తెప్పో త్సవ, డోలోత్సవాల సందర్భంగా, దేవస్థానం ఏసీ, ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, దేవస్థాన అభివఅద్ధి కమిటీ అధ్యక్షుడు రామన్న సభ్యుల పర్యవేక్షణలో, యాజ్ఞికులు వామనా చార్య, వేద పండితులు రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధానా ర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్య, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మీ నారసింహునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా... 2లో



## భువనగిరి ఎంపి కోమటిరెడ్డిపై కేసు

- చెరుకు సుహాస్ ఫిర్యాదుతో నమోదు
- ఎంపి కోమటిరెడ్డిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తా: సుధాకర్

నల్లగొండ,మార్చి7(ప్రజామంటలు): కాంగ్రెస్ సీనియర్ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై నల్లగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపిఎస్ 506 సెక్షన్ కింద నల్లగొండ వన్ టౌన్ పోలీసులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కేసు నమోదు చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, ఆయన కొడుకు డాక్టర్ చెరకు సుహాస్‌ను చంపుతానని బెదిరించిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌ను తన అనుచరులు చంపేస్తారంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. చెరుకు సుధాకర్ కొడుకు సుహాస్‌కు కోమటిరెడ్డి కాల్ చేసిన ఆడియో వైరల్ అయింది. ఈ క్రమంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చెరుకు సుధాకర్, కొడుకు సుహాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మిగతా... 2లో

## లైఫ్ సైన్సెస్ ఫెలోషిప్ కోసం దరఖాస్తులు

### ట్వీట్ చేసిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): టీఎస్ లైఫ్ సైన్సెస్ ఫెలోషిప్ కోసం తెలంగాణ సర్కార్ దరఖాస్తులను ఆహ్వానించింది. మానవ జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు నిపుణులు ముందుకు రావాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం టీఎస్ లైఫ్ సైన్సెస్ ఫెలోషిప్ అందిస్తున్నట్లు

మిగతా... 2లో

## ప్రజానాడి





## కేంద్ర పథకాలకు సహకరించని రాష్ట్రం

- ట్రైబల్ వర్సిటీ డీపీఆర్ కోసం కోటి ఇచ్చాం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): కేంద్ర పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రం ఏం అడిగినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాన మీడియాతో మాట్లాడారు. ట్రైబల్ యూనివర్శిటీ డీపీఆర్ కోసం కేంద్రం కోటి రూపాయలు ఇచ్చిందని కానీ.. రాష్ట్ర ప్రభుత్వం స్థలం కూడా కేటాయించడం లేదని ఆరోపించారు. జేబీఎస్, ఫలక్ నుమా మెట్రో కోసం కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని చెప్పారు. అయితే ఎంఐఎం నేతల ఆస్తుల కోసమే ఫలక్‌నుమా మెట్రోను అడ్డుకున్నారని ఆరోపించారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటి వరకు ల్యాండ్ ఇవ్వలేదని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఘట్‌కేసర్, యాదాద్రి ఎంఎంటీ కోసం భూమిలివ్వడం లేదని ఆరోపించారు.

జనం రాసే ఉత్తరాలకు తాము సమాధానం చెబుతాం కానీ.. తమ ఉత్తరాలకు సమాధానం చెప్పే సంస్కారం కేసీఆర్‌కు లేదన్నారు.

రామగుండం, బీహెచ్ఈఎల్ ,శంషాబాద్‌లో ఈఎస్ఐ ఆస్పత్రులు నిర్మిస్తామని పదే పదే లేఖ రాసినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు

## నారీశక్తిని చాటుతున్న మహిళా విజయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులైన మహిళలకు ప్రత్యేక సెలవును మంజూరు చేసి మహిళలను సమున్నతంగా గౌరవిం చుకుంటున్నామని పేర్కొన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ రాష్ట్రం మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని సీఎం తెలిపారు. ఆడబిడ్డ తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి ఆ బిడ్డ జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ ఆడబిడ్డను కంటికి రెప్పలా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటున్నదని సీఎం వివరించారు. మహిళా సర్వతోముఖా భివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ వంతమైన కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం వివరించారు.

## మహిళా బిల్లుకు తొలగని అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. ఇలా వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారు అవుతున్నారు. మన్ కీ బాత్ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిం చేదే తప్ప, తన అభిప్రాయాలు చెప్పే వేదిక కాదని అంటున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో సగం శాతం మంది మహిళలు కోరకుంటున్న మహిళా బిల్లుపై స్పష్టం చేయడం లేదు. ప్రధాని తన ఉద్దేశాలను చెబుతున్నారే తప్ప ప్రజల వాణిని వినడం లేదన్న ప్రతిపక్షాల విమర్శలకు ఆయన సమాధానం చెప్పారు. యధారాజా తథా ప్రజ అన్నచందంగా విపక్షాలు కూడా ధైర్యంగా మహిళా బిల్లు కావాలని పట్టుబట్టడం లేదు. ఇది గట్టెక్కితే ఎక్కడ తమ సీటు గల్లంతవుతుందో అన్న భయం ప్రతి ఒక్కరిని వెన్నాడుతోంది. అందకే విపక్షనేతలు కూడా మహిళా బిల్ల కోసం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చట్టసభల్లో మూడోవంతు రిజర్వేషన్లు ఎవరి దయాధర్మంగానో కాకుండా హుక్కుగా, సగౌరవంగా లభించాల్సి ఉంది. మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. ఏకాభిప్రాయ సాధన, ఉపకోటా పేరిట ఇంతకాలం రాజకీయం చేస్తూ వచ్చారు. ఇప్పటికే రాజ్యసభామోదం పొందిన మహిళా బిల్లుకు లోక్‌సభలో మద్దతు పలికే పార్టీల్ని కూడగట్టే యత్నాలను చేయాలి. మహిళల హక్కుల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోకుండా చూడాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికారపక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళాబిల్లుకు మద్దతు ఇస్తామని టిఆర్ఎస్ కూడా ఎప్పుడో ప్రకటించింది. అయితే దానిపై ఒత్తిడి తేవడం లేదు. ఉపకోటా పేరుతో దీనిని అడ్డుకోవాలనుకోకుండా నేరుగా ముందు బిల్లుకు ఆమోదం పలకాలి. ప్రభుత్వాలు ఏకపక్ష ధోరణితో మహిళలను విభజించి పాలిస్తుంచే తీరు పక్కన పెట్టకుంటే అది ఎంత మాత్రం సాధికారత సాధనకు ఉపయోగపడదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఏటా జరుపు కుంటున్నా, మహిళలకు సమానహక్కులు, వారికి ప్రాతినిధ్యం వంటి విషయాల్లో ఇంకా మనం వెనకబడే ఉన్నాం. వారిని ముందుకు వెళ్లకుండా వెన్నక్కి నెట్టేస్తూనే ఉన్నాం. మోడీ ప్రభుత్వం వచ్చి ఎనమిదన్న రేళ్లు అయినా మహిళా బిల్లుకు అతీగతీ లేదు. ఇన్ని అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా నిరూపించు కుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. ఈ రోజుల్లో అమ్మాయిలంతా చక్కగా చదువుకుంటు న్నారు. మంచి ర్యాంకులు సాధిస్తున్నారు. అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారు. ఉద్యోగాల వేటలో తమ సత్తాను ప్రపంచానికి చాటుతున్నారు. కానీ ఇంకా... విజయాలు సాధించాల్సిన ఎంతో మంది అమ్మాయిల కు రేసులో నిలబడే అవకాశం ఇవ్వడం లేదు. మహిళా బిల్లుతో రాజకీయాల్లో రాణిస్తే భారత సమాజం తీరు కూడా మారుతుందనడంలో సందేహం లేదు. ప్రధాని మోడీ ఇప్పటికైనా తన మౌనాన్ఇన వీడి మహిళా బిల్లుకు తానే ముందు తెరతీయాలి. ఆయన తన చిత్తశుద్ధిని చాటాలి. లేకుంటే బిజెపి పట్ల కూడా ప్రజల్లో విశ్వాసం పోగలదు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ మహిళా బిల్లును గట్టెక్కించాలని ప్రధాని మోడీకి నిర్ద్వందంగా చెప్పారు. దీనిపై ఔనని లేదా కాదని కూడా సమాధానం రాలేదు. మోడీ మనసులో మహిళా బిల్లుకు సంబంధించిన ఆలోచనలను వెల్లడి కావడం లేదు. బిజెపి మహిళా నేతలు కూడా ఒత్తిడి తెచ్చే ధైర్యం చేయడం లేదు. చట్టసభల్లో ఉంటున్న మహిళా ఎంపి కూడా గళం విప్పడం లేదు. నిజానికి మహిళా ప్రతినిధులు గట్టిగా నిలబడితే తప్ప దీనికి పరిష్కారం దక్కదు.

## వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే..

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. తెలంగాణలో అతి పెద్ద మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేశాం. దేశానికే హైదరాబాద్ మొబిలిటీ కేంద్రంగా మారుతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మంగళవారం కాకతీయ హోటల్‌లో జరిగిన 2022-23 సీఐఐ రాష్ట్ర వార్షిక సమావేశంలో మంత్రి ఈ మేరకు



వ్యాఖ్యలు చేశారు. వ్యాపారులు, పెట్టుబడులకు రాష్ట్రంలో అద్భుతమైన వాతావరణం ఉందని తెలిపారు. ఇటీవల బయో ఏషియా సదస్సు విజయవంతంగా నిర్వహించుకున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరానికి ఎన్నో అనుకూలతలు, బలాలు ఉన్నాయన్నారు. 9 బిలియన్ టీకాలు హైదరాబాద్ లోనే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తయ్యే టీకాల్లో 50 శాతం ఇక్కడే అని మంత్రి అన్నారు.ప్రపంచంలో అతిపెద్ద స్టెంట్ తయారీ కేంద్రం మన డివైజెస్ పార్కు తెలంగాణలో ఉందని అన్నారు. దేశానికే హైదరాబాద్ మొబిలిటీ కేంద్రంగా మారుతోందన్నారు. లైఫ్ సైన్సెస్‌తో పాటు టెక్నాలజీ రంగానికి హైదరాబాద్ అత్యుత్తమ వేదికగా మారిందని సదస్సులో తెలిపారు. ప్రైవేటు రంగంలో ఉపగ్రహాల తయారీ మొట్టమొదటగా హైదరా బాద్‌లోనే జరిగిందని గుర్తుచేశారు. డ్రోన్ల ద్వారా ఔషధాలు సరఫరా చేసే వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని అన్నారు. ఈవీ, బ్యాటరీల తయారీ రంగంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని అన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థకు 200 ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# సమానత్వంతో సాగాలి


"యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతః" స్త్రీలు గౌరవించబడే చోట దేవతలు కొలువైఉంటారు. స్త్రీలు ఆనందంగా ఉంటేనే ప్రశాంతత నెలకొంటుంది. ఆ కుటుంబం,ఆ దేశం సంతోషాలతో విలసిల్లుతుంది.

సూర్యుడు అలసిపోయి మెల్లమెల్లగా పడమటి తీరం జారుకుంటున్న వేళ. ఆవులమందలన్నీ ఇంటిదారి పడుతున్న వేళ. ఒక చిన్నపిల్లవాడు ఆరుబయట ఆడుకుంటూ కాలికి బండతాకి కిందపడ్డాడు. బాధను భరించలేక అప్రయత్నంగానే "అమ్మాఅమ్మా" అంటూ ఏడ్వసాగాడు.

ఉదయం నుండి సాయంత్రం వరకు ఆఫీసు పనిలో విసిగివేసారి సాయంత్రానికి ఇంటికి వచ్చిన భర్త "ఏమేవ్ కాఫీ" అంటూ కర్చీలో వాలాడు. కాలేజీలో ఏవో కుర్రకారు వేషాలు, గొడవలతో విచారం పొదువుకున్న అన్నను చూసి "ఏరా అన్నయ్య!ఏమైంది? అలా దిగులుగా ఉన్నావు!" అంటూ పక్కనే చేరి ఓదార్పుతో ఆప్యాయతను పంచిన ఒక చెల్లి.

అనారోగ్య సమస్యలు,కుటుంబ బాధ్యతలు, పని ఒత్తిడిలో కూరుకుపోయిన తండ్రి చంకలోకెక్కి బుగ్గన ముద్దుపెట్టి బాధను మరిపించి ప్రేమను కురిపించిన ఓ చిట్టితల్లి. ఇలా.... తల్లిగా, చెల్లిగా, ఆలిగా,బిడ్డగా మగవానితో విడదీయలేని అనుబంధం ఆమెది.

ఉదయమే లేచి ఇంటిపనంతా చేసి బాక్సులు సర్దగా ఆపీసుకు లేటవుతుందని అరిచే భర్తలెందరో. కూలీ నాలి చేస్తూ ఇల్లు గడుపుతూ అవసరాలకై నాలుగుపైసలు దాచుకుంటే వాటిని సైతం దొంగిలించే



మొగుళ్లెందరో. చిన్న పిల్లలను సైతం వదలక కామపుకోరలకు బలిచేస్తున్న మృగాలెందరో. ఇంటా బయటా పనిచేస్తూ ఆర్థికంగా చేయూతనిస్తున్నా అనుమానపు పెనుభూతం ఆవహించి అణగదొక్కుతున్న మగమహారాజులెందరో.

అలసట లేని ఆరాటం, సమాజంలో అస్తిత్వానికై నిరంతర పోరాటం, మగవాని మనసులో స్థానంకై ఎదురుచూపు, కామాంధుల కోరలకు చిక్కుకుంటామన్న భయం మహిళలను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. వెలకట్టలేని ప్రేమను అందిస్తూ విలువల జాడేలేని మగువలెందరో. జీవితమంతా క్రొవ్వొత్తిలా కరిగించినా వెలుగుదారులు చూడని మహిళలెందరో.

ఇంకా సమాజంలో స్త్రీ వెనకబడేఉంది. అంతర్గతంగా హింసను , మానసిక వేదనను భరిస్తూనే ఉంది. అన్ని రంగాల్లో రాకెట్ లా దూకుసుకుపోతున్నా...ఎక్కడో ఒకచోట అవమానం తప్పడం లేదు. ఎంతటి హెూదాల్లో ఉన్నా మగవాని అణచివేత తప్పడం లేదు. ఉన్నత చదువులు చదివినా పురుషాధిక్యత తప్పడం లేదు.

నేటి తరంలో కొంతమార్పైతే వచ్చినట్టుగానే అనిపిస్తుంది. ఇద్దరూ ఉద్యోగం చేసే ఇంట్లో భర్త కొన్నిపనుల్లో సహకరిస్తూ ఉండటం గమనిస్తూనే ఉన్నాము. కానీ...ఇంకా మగవారి ఆలోచనావిధానంలో మార్పు రావాలి. ఆడవారిని చూసే వైఖరి మారాలి.

ఇంటాబయటా ఆడవారికి విలువనివ్వాలి. ఇద్దరూ సమానమనే భావన బలంగా నాటుకోవాలి. అప్పుడే మహిళాసాధికారత సాధ్యమైనట్టు.



- అయిత అనిత, కవయిత్రి
జగిత్యాల, 8985348424

# భువనగిరి ఎంపి కోమటిరెడ్డిపై కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమ నాయకుడినైన తనను ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దూషించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని, వెంటనే ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ డిమాండ్ చేశారు. బీసీ కులానికి చెందిన నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వెంకట్ రెడ్డి అహంకారాన్ని తెలియ జేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావ డానికి పార్టీ నాయకులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పని చేయిం చాల్సిది పోయి.. వెంటకట్‌రెడ్డి అట్లా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ను పూర్తిగా డ్యామేజ్ చేయాలన్నదే కోమటిరెడ్డి లక్ష్యంగా కనిపిస్తున్నట్లు ఉందన్నారు. ఈ విషయాన్ని త్వరలోనే పార్లమెంటు స్పీకర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌పై తాను చేసిన వ్యాఖ్యలు భావో ద్వేగంతో చేసినవేనని, వేరే ఉద్దేశం లేదని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. 33ఏళ్ళ తన రాజకీయ జీవితంలో ఎప్పుడు కూడా రాజకీయ ప్రత్యర్థులపై గానీ, ఇంకెవరి పైనా కూడా దూషించలేదని చెప్పారు. తన శత్రువులను కూడా దగ్గర తీసే తత్వం నాదన్న కోమటిరెడ్డి.. తిట్టాలనుకుంటే రెగ్యులర్ ఫోన్ ఎందుకు చేస్తానంటూ ప్రశ్నలు సంధించారు. తాను మాట్లాడిన విషయాలు కట్ చేశారని, కొన్ని అంశాలు మాత్రమే లీక్ చేశారని కోమటిరెడ్డి ఆరోపించారు. రికార్డు పెట్టారని తనకు తెలు సని, పార్టీలో జాయిన్ అయిన నాటి నుంచి చెరకు సుధాకర్ తనను తిడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు తిడుతున్నారని కూడా అడిగానన్నారు. చెరకు సుధాకర్ పై పీడీయాక్ట్ పెడితే.. తానే కోట్లాడానని, తనను తిట్టొద్దని మాత్రమే చెరకు సుధాకర్ కొడుకుకు చెప్పానని స్పష్టం చేశారు. అన్యదా భావించొద్దని ప్రజలను కోరుతున్నాని కోమటిరెడ్డి అన్నారు. తనను సస్పెండ్ చేయాలని, దరిద్రులు అనడం వల్లే.. భాధతో మాట్లాడానని తెలిపారు. నకిరేకల్ లో తనపై పోస్టర్ లు వేశారన్న ఆయన... ఎవరు వేశారో కూడా తెలుసని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వాళ్ళు చంపేస్తారేమోనని భయంతో మాత్రమే చెప్పానని, తనపై చేసిన వాఖ్యలను ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేక, ఇంఛార్జి ఠాక్రే కు ఫిర్యాదు చేశానన్నారు.

# ప్రేమపేరుతో చదువులకు స్వస్తి

(మొదటి పేజీ తరువాయి)

లెక్కపెట్టే స్థితికి వచ్చింది. ఆమె మంచిగా చదువుకోవాలని, మంచి భవిష్యత్ పొందాలని కలలు కన్న తల్లిదండ్రులకు తీరని వ్యథను నింపింది. ముక్కోణపు ప్రేమ కథ ముగ్గురు విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టగా.. ప్రేమ వద్దనుకుని చదువు బాట పట్టిన మరో విద్యార్థి జీవితానికి చరమగీతం పాడింది. కారణమేదైనా.. మంచి భవిష్యత్తు ఉన్న నలుగురు విద్యార్థుల జీవితాలు నాశనమయ్యాయి. సంచలనం సృష్టించిన విద్యార్థి నవీన్ హత్య కేసు వెనుక ఆసక్తికరమైన అంశాలెన్నో వెలుగు చూస్తున్నా యి. వీరిలో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. తెలిసీ, తెలియని వయసులో ప్రేమ పేరిట ఒక అమ్మాయి చుట్టూ తిరిగినప్పటికీ.. కులాలు వేరైనందున అది పెళ్లి పీటల దాకా చేరదని గ్రహించాడు నవీన్! ప్రేమను పక్కన పెట్టి చదువుపై దృష్టి సారిస్తే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని భావించాడు. వయసుతో పాటు వచ్చిన కొద్దిపాటి పరిపక్వతతో ఇలా ఆలోచించి.. ప్రియురాలు నీహారిక సెల్‌ఫోన్‌ను బ్లాక్ చేసి ఆమెకు దూరంగా ఉంటూ చదువుకుంటున్నాడు. ఆ సమయంలో.. అతను ప్రేమించిన యువతిని మాయమాటలతో నమ్మించి ప్రేమపేరిట వలలో వేసుకున్నాడు హరిహరకృష్ణ. కానీ, భవిష్యత్తులోనైనా తమ ప్రేమకు నవీన్ ఎక్కడ అడ్డంకిగా మారుతాడోననే ఆందోళనతో అతడి ప్రాణాలు నిలువునా తీయడానికి ప్రణాళిక రచించాడు. మర్డర్ చేసి, తప్పించుకునే మార్గాల కోసం యూట్యూబ్ వీడియోలు, క్రైం సీరియళ్లు, సినిమాలు చూసి.. మూడు నెలలపాటు అతడి హత్యకు ప్రణాళిక రచించాడు. ఆధారాలు లభించకుండా చేస్తే పోలీసుల నుంచి సులువుగా తప్పించుకోవచ్చన్న ధీమాతో హత్య చేశాడు. తన హీరోయిజాన్ని చూపించుకోవడం కోసం.. నవీన్‌ను హత్య చేసిన చోటుకు తన స్నేహితుడు హసన్‌ను, ప్రియురాలు నీహారికను తీసుకెళ్లి వారినీ ఈ నేరంలో భాగస్వాములను చేశాడు. అయితే నీహారికి అప్పుడైనా జాగ్రత్త పడితే ఈ ఉచ్చులో పడేది కాదు. కానీ ఓ రకంగా హరిహరకు మద్దతుఆ నిలిచింది. నవీన్ మృతదేహాన్ని గుర్తుపట్ట కుండా చేసి.. సెల్‌ఫోన్‌లో డేటా డిలీట్ చేస్తే పోలీసులు పట్టుకోలేరంటూ హరిహర చెబితే గుడ్డిగా నమ్మింది. చివరికి పోలీసుల చేతికి చిక్కి కటకటాలపాలయ్యింది. ఇది నీహారిక లాంటి అమ్మాయిలకు ఓ హెచ్చరిక. ప్రేమ పేరుతో వలలో చిక్కుకోవడమే గాకుండా జీవితాన్న సర్వనాశనం చేసుకుంది. నేరం చేసి, కాల్ డేటా డిలీట్ చేస్తే పోలీసుల నుంచి తప్పించుకోవచ్చనుకోవడం అవివేకం. సాంకేతిక నైపుణ్యంతో నేరగాళ్ల ఆట కట్టిస్తారని ఊహించి ఉండలేదు.ఇలాంటి పిల్లలను కన్న తల్లిదండ్రులు తమ పిల్లలు పెడదోవ పట్టకుండా ఎల్లవేళలా వారిని ఓ కంట కనిపెట్టడంతో పాటు..హెచ్చరికలు చేస్తూ ఉండాలి. లేకపోతే నీహారిక, హరిహర లాగా జీవితాను నాశనం చేసుకుంటారు.

# పెరుగుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

ఉక్కపోత పెరిగి పోవడంతో ఉపశమనం పొందేందుకు ప్రజలు ప్రత్యామ్నాయాలను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు జిల్లాలో నమోదవుతుంటాయి. గతేడు కంటే ఈ సారి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలి కాలంలో రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ యేడు మార్చి మొదటి వారంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గతేడు వేసవిలో అత్యధికంగా 47డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైన దాఖలాలు ఉన్నాయి. రాబోయే ఏప్రిల్, మే మాసాలలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం 10గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. మధ్యాహ్న సమయంలో కొందరు మహిళలు, చిన్న పిల్లలు గోడుగు సహాయంతోనే బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వేసవి పరిస్థితులకు అనుగుణంగా జనం ఏర్పాట్లను చేసుకుం టున్నారు. ఇప్పటికే శీతల పానీయాల కేంద్రాలు ఏర్పాటు కావడంతో చల్లని పానీయాలను తాగుతూ సేదతీరుతున్నారు.ఇండ్ల పైకప్పులు, ఇంటి ముందు చల్లని పందిర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే రైతులు వేసవిలో తీసుకునే జాగ్రత్తలు, పండించే పంటల పై దృష్టి సారిస్తున్నారు. మొత్తానికి పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనువుగా ఏర్పాట్లను చేసుకునే పనిలో ప్రజలు నిమగ్నమయ్యారు. కూలర్లు, కుండలకు గిరాకీ పెరిగింది.

# వైభవంగా యోగానందుని తెప్పోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 4 గంట లకు శ్రీయోగానంద నారసింహ ప్రధానా ఆలయం నుండి వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో భక్తజనం తోడురాగా, నారసింహుని ఉత్సవ మూర్తులను బ్రహ్మ పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా కొని తెచ్చారు. అనంతరం ప్రత్యేక నూతన బహూ కళత హంస వాహనంపై స్వామిని ఆసీనుల గావించి, కోనేటి నీటిపై అయిదు ప్రదక్షిణలు నిర్వహించగా భక్తి శ్రద్ధలతో కన్నులారా





గాంచిన భక్తులు పూజా ద్రవ్యాలు సమర్పించి కైమోడ్పులిడి తన్మయులైనారు.

తరువాత బ్రహ్మాపుష్కరిణి మధ్య వేదికపై గల భోగ మంటపములో గల ఊయలలో స్వామిని ఆసీనుల జేసి డోలోత్సవాన్ని జరపగా భక్తులు జయజయ ధ్వనాలతో ప్రార్థించారు. ఉత్తర ద్వారంగుండా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా, ఇరుకైన మార్గం గుండా లోనికి వెళ్ళి కట్న కానుకలను సమర్పించి దర్శనాలు చేసుకున్నారు. రాత్రి 9గంటల వరకూ కార్యక్రమం కొనసాగింది. అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగిన సందర్భంగా జగిత్యాల ఎస్పీ భాస్కర్ మార్గదర్శకత్వంలో, ధర్మపురి సీ ఐ కోటేశ్వర్ పర్యవేక్షణలో, పలువురు సబ్ ఇన్స్ పెక్టర్లు, డివిజన్ లోని పెద్ద మొత్తంలో ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, హెూంగార్డులతో పాటు సెక్షన్ల ప్రత్యేక ఆర్మ్డ్ పోర్స్ తో ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసుకోకుండా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మంత్రి సతీమణి స్నేహ లత ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతీమణి రాధిక, ధర్మపురి, మార్కెట్ మాజీ చైర్మన్ రాజేశ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ సునీల్, తదితరులు పాల్గన్నారు.

# పిళ్లైకి ఏడురోజుల ఇడి కస్టడీ

- కస్టడీలో తల్లి,భార్యతో మాట్లేడేందుకు అనుమతి
- కవితకు సంబంధం ఉందని వెల్లడించిన పిళ్లై



న్యూఢిల్లీ,మార్చి7(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన రామచంద్ర పిళ్ళైని.. ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. కేసులో మరో నిందితుడిగా ఉన్న సమీర్ మహేంద్రతో కలిసి ఢిల్లీ లిక్కర్ స్కాంలో.. రామచంద్ర పిళ్ళై కీలకంగా వ్యవహరిం చారని.. హవాలా రూపంలో నగదు లావాదేవీలు చేశారని.. ఈ లావాదేవీలకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉన్నందున కస్టడీ ఇవ్వాలని ఇడి పిటీషన్ దాఖలు చేసింది. అధికారుల పిటీషన్ తో ఏకీభవించిన కోర్టు.. అరుణ్ రామచంద్ర పిళ్ళైని.. ఏడు రోజుల కస్టడీకి అనుమతిం చింది. దీంతో ఆయన మార్చి 13వ తేదీ వరకు ఈడీ కస్టడీలో ఉండనున్నారు. కస్టడీలో ఉన్న సమయంలో తన తల్లితో ఫోన్ లో మాట్లాడేందుకు అనుతించింది కోర్టు. అదే విధంగా ప్రతి రోజూ తన భార్య, బావమరిదిని కలుసుకునేందుకు సైతం అంగీకరించింది న్యాయస్థానం. అనారోగ్యంతో బాధపడుతున్న పిళ్ళైకు.. హైపో థైరాయిడ్ మందులు, వెన్ను నొప్పికి బెల్ట్‌ను కస్టడీలోనూ ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది కోర్టు. కెమెరా ముందు మాత్రమే ప్రశ్నించాలని ఈడీ అధికారులను ఆదేశించింది కోర్టు. ఇప్పటికే 29 రోజులు విచారించామని.. అయినా ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదని.. కస్టడీ కావాలని అధికారులు కోరారు. రామచంద్ర పిళ్ళై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రతినిధిగా ఉన్నారని.. మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని కోర్టుకు స్పష్టం చేశారు. సౌత్ గ్రూప్‌లో ఎమ్మెల్సీ కవిత ప్రతినిధిగా.. అరుణ్ రామచంద్రపిళ్ళై వ్యవహరించినట్లు ఇడి కోర్టుకు వివరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అతని పాత్ర చాలా స్పష్టంగా ఉందని.. ఇండో స్పిరిట్ కంపెనీలో అతను భాగస్వామిగా కూడా ఉన్నారని కోర్టుకు సమర్పించిన డాక్యుమెంట్స్ వివరించింది ఈడీ. రాబిన్ డిస్టిలరీస్ పేరుతో వ్యాపారం చేసిన రాంచంద్ర పిళ్ళై.. ఢిల్లీ పెద్దలకు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇండో స్పిరిట్‌తో పాటు కొందరి నుంచి 2 కోట్ల 30 లక్షలు వసూలు చేసి ఢిల్లీ పెద్దలకు ముట్టజెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో 14వ నిందితుడిగా ఉన్నారు రామచంద్ర పిళ్ళై. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇప్పటికే 11 మంది అరెస్టయ్యారు. వరుస అరెస్ట్‌ల నేపథ్యంలో మరోసారి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరు తెరపైకి వచ్చింది. తదుపరి అరెస్ట్ ఆమెనంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆమె మాజీ ఆడిటర్ బుచ్చిబాబు అరెస్టైన విషయం తెలిసిందే. ఇక ముందు కూడా మరిన్ని అరెస్ట్‌లు ఉండే అవకాశముందని తెలుస్తోంది.

## బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంది ఎవరో?

(మొదటి పేజీ తరువాయి)

దుబ్బాక, మునుగోడు, హుజురాబాద్‌లో కాంగ్రెస్ పరిస్థితి ప్రజలు చూశార న్నారు. కాంగ్రెస్‌ను ఢిల్లీలో, గల్లీలో ఎవరూ పట్టించు కోవడం లేదని పేర్కొన్నారు. బీజేపీ బలంగా ఉందని.. అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## లైఫ్ సైన్సెస్ ఫెలోషిప్ కోసం దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ ట్వీట్ చేశారు. లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టంను 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన టీఎస్ లైఫ్ సైన్సెస్ ఫెలోషిప్ కోసం నిబద్ధత కలిగిన నిపుణులు దరఖాస్తు చేసుకోవాలని కేటీఆర్ పేర్కొన్నారు.

## కాబోయే ముఖ్యమంత్రి కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ కంపెనీలను వివిధ దేశాల నుంచి తీసుకువస్తున్నాడన్నారు. ఏ రాష్ట్రానికి లేని విధంగా పెట్టుబడులు పెట్టిస్తూ, వరంగల్‌కు కూడా పెద్దపీట వేస్తున్న కేటీఆర్ తొర్రూరు బహిరంగ సభకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు ఇప్పిస్తున్న ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. కేటీఆర్ సభ రోజున అభయ హస్తం, సున్న వడ్డీ రుణాలను అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం వేలాది కోట్ల రూపాయాలను ఖర్చు చేయడంతోపాటు డీఆర్డీఏ ఆధ్వర్యంలో వివిధ పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వం వారికి ఉపాధి మార్గాలను చూపుతోందన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సీఎం కేసీఆర్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూస్తోందని, కాని బీఆర్ఎస్ అధికారంలో వచ్చిన తర్వాత వారిని మరింత చైతన్యపరిచేలా కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటు న్నారన్నారు.

సమావేశంలో డీఆర్డీఏ పీడీ మిట్టపెల్లి సంపత్‌రావు, ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కిషన్, ఏపీఎం అశోక్, రైతుబంధు కన్వీనర్ ఆకుల సురేందర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. పర్వతగిరి మండలంలోని ఏనుగల్లులో బుధవారం నిర్వహించే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గ్రామంలో హెలీప్యాడ్, సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపెల్లి వినోద్‌కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో మహిళలకు ఏర్పాటు చేసే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించిన అనంతరం 5 వేల మందితో నిర్వహించే బహిరంగసభలో కేటీఆర్ పాల్గొంటారని అన్నారు. క్యాంపును మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గోపి, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, ఆర్డీవో మహేందర్‌జీ, జడ్పీ మాజీ చైర్మన్ త క్కళ్లపెల్లి నారాయణరావు, జడ్పీటీసీ సింగులాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఆలయంలో ఘనంగా బాబా పాదుకల సేవలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్.

**జగిత్యాల మార్చి 07 (ప్రజా మంటలు) :** పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం జగిత్యాల శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో వైబోవోపేతముగా



బాబా పాదుకల పల్లకి సేవలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ పక్షాన అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార కైలాసం, గుండేటి రాజు, నాగుల కిషన్ గౌడ్, గొల్లపల్లి శ్రీధర్ గౌడ్, గారు పాల్గొన్నారు.

## మాదిగ సంఘం ఆధ్వర్యంలో కామిని పౌర్ణమి

**జగిత్యాల మార్చి 07 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట వాడ మాదిగ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కామిని పౌర్ణమి పురస్కరించుకొని



సాయంత్రం వేళ డబ్బు చప్పుళ్లతో మడలేశ్వర స్వామి ఆలయం వద్ద కామ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళహారతి డప్పు చప్పులతో ప్రదక్షిణాలు చేసి అనంతరం కామ దహనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరింతలు కొడుతూ దహన కార్యక్రమాన్ని కొనసాగించారు. మాదిగ సంఘం అధ్యక్షులు రాజంతోపాటు పలువురు సభ్యులు జిల్లా సమరసత వేదిక అధ్యక్షులు చిట్ల గంగాధర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అసలే సీజనల్ వ్యాధులు అందునా తాగు నీరు కలుషితం


**జగిత్యాల మార్చి 07 (ప్రజా మంటలు) :** జగిత్యాల పట్టణంలో కలుషితమైన మున్సిపల్ త్రాగునీరు తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతిరోజు బల్దియా సరఫరా చేసే త్రాగునీరు గత మూడు రోజుల నుండి



కలుషితమై రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నీరు తాగితే ఆనారోగ్యం బారిన పడే ఆవకాశం ఉంది అసలే సీజనల్ వ్యాదులు జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కుంటూ ఉన్నారు. ఈ కలుషిత నీరు రావడంపై ప్రజలందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే బల్దియా సరఫరా చేసే త్రాగు నీరు కొన్ని వార్డు ల్లో కనీసం ఆరగంట కూడా సక్రమంగా రావడంలేదని అంటు వాపోతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్వచ్ఛమైన నీరు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా వసంతోత్సవ వేడుకలు.

**జగిత్యాల మార్చి 07 (ప్రజా మంటలు) :** జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హెూలీ పండుగను పురస్కరించుకొని వసంతోత్సవ కార్యక్రమం



నిర్వహించారు. అంతకుముందు మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని సర్వంగ సుందరంగా అలంకరించారు. హనుమాన్ చాలీసా భక్త బృందం కన్వీనర్ సంఘనభట్ల నరేంద్ర శర్మ బృందం చే హనుమాన్ చాలీసా సామూహిక పారాయణ కార్యక్రమం నిర్వహించారుఆలయ అర్చకులు. విచ్చేసిన భక్తులపై సంప్రదాయబద్ధమైన రంగుల జలాలచే ఆశీర్వచనం చేశారు. స్వామి నిర్మల్యం పూలతో భక్తులపై చల్లారు. భక్తులు విశేష సంఖ్య లో పాల్గొని మూలమూర్తుల ను దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదంతో పాటు వేసవిని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ చేశారు.సత్యసాయి భక్తులు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

# పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై రాష్ట్ర ప్రభుత్వ పన్ను మినహాయించాలి

◆ **ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**రాయికల్ మార్చి 07 (ప్రజామంటలు):** పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై రాష్ట్ర ప్రభుత్వ పన్ను మినహాయించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు పరచకుండా జాతీయస్థాయిలో 150 జనాభా ఉన్న కేంద్ర ప్రభుత్వం రూ.1లక్ష 20 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపై అప్పుల భారం మోపడంతో ఒక్కొక్కరిపై లక్ష రూపాయల అప్పుతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినయని రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు చేపట్టే బదులు రాష్ట్రం విధించే పన్నును మినహాయిస్తే ప్రజలపై ధరల భారం తగ్గుతుందని సూచించారు. కేంద్రాన్ని నిందించడానికే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ధరలబారాన్ని తగ్గించే ప్రణాళిక చేపట్టడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెరిగిన ధరలను ప్రజలపై భారం మోపకుండా అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ధరల భారాన్ని భరించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతాంగానికి రుణమాఫీలు చేపట్టకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి విమర్శించారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుండి మహిళలకు ఉచిత వడ్డీ మాపి లేక రూ. 3 వేల కోట్లు కాగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.750 కోట్లు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసుకుంటే మిగిలిన రూ.2వేల250 కోట్ల వడ్డీ మాపి రూపాయలు విడుదల కాకపోవడంతో ఆడపడుచుల్లో ఆందోళన నెలకొందన్నారు. గ్రామ పంచాయతీలు,పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పాఠశాల అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం నిధులతోనే చేపడుతున్నాయని ప్రజా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం



అమలు చేసిందన్నారు. ఇలాంటి బృహత్తరమైన పథకానికి కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం రూ.95 వేల కోట్లు కేటాయిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.72 వేల కోట్లకు కుదించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు మ్యా కల రమేష్, రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి, నాయకులు ఏద్దండి దివాకర్ రెడ్డి, మున్ను, కొమ్ముల ఆదిరెడ్డి, రాకేష్ నాయక్, అశోక్ నరసింహారెడ్డి, మండ రమేష్, మధు, మసూద్, రవీందర్, రఘు, భూమయ్య, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# మానవాళీ మనుగడ కోసం హెూమాలు అవసరం

**జగిత్యాల మార్చి 07 (ప్రజా మంటలు) :** జగిత్యాల మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో మంగళవారం పంచకుండాత్మక హెూమం రుత్వికులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ లలితమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు మూడవరోజు నిత్యహ వనం, స్థాపిత దేవత ఆరాధన, త్రయోదశ కలష స్నపనం, నిత్యపూర్ణహుతి,మహిళలచే శ్రీ లలితా సహస్ర పారాయణం, ట్రస్టీలచే పంచకుండాత్మక హెూమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలు జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య కౌశిక ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో వేద పండితులు తిగుళ్ల విషు శర్మ, రూత్వికులు హెూమం నిర్వహించారు. ప్రతిష్టించే శ్రీలలితమాత అమ్మవారి విగ్రహానికి తిగుళ్ల విషుశర్మ ఆధ్వర్యంలో రుత్వికులు రోజుకో రకమైన అభిషేకం నిర్వహిస్తుండగా మంగళవారం వడ్లతో దాన్యాభిషేకం నిర్వహించారు. సుహాసినిలు లలితా మాతను వేడుకుంటూ భజనలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త పాంపట్టి రవీందర్,ఉటూరి శ్రీనాథ్ దంపతులు, జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేపల్లె హరికృష్ణ దంపతులు,వుటూరి భద్రీనాథ్, మాజీ జెడ్పిటిసి ముస్కు



ఎల్లారెడ్డి,బోయినిపెల్లి జగన్మోహన్ రావు, ఎన్నం కిషన్ రెడ్డి, పెద్ది అశ్విని,ఉటూరి కళ్యాణి,పాంపట్టి సులోచన, మార కైలాసం, రాజేశం, హరిప్రియ,శైలజ, శ్రీనివాస్,శివప్రసాద్, సత్యనారాయణ తో పాటు పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు ఔషధాల ఖర్చు తగ్గించడమే జనఔషధీ పథకం లక్ష్యం

◆ **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
◆ **నిమ్స్ వద్ద జన ఔషధీ దివాస్ వేడుకలు**

**సికింద్రాబాద్, మార్చి 07 ( ప్రజామంటలు ):** పేదలకు వైద్యంతో పాటు ఔషదాల ఖర్చును గణనీయంగా తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన ఔషధీ పథకాన్ని అమలు చేస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సిటీలోని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ వద్ద జన ఔషధీ దివాస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..– 2017లో 3 వేల జనఔషధీ కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు వాటి సంఖ్య 9,177కు చేరిందన్నారు. –జన ఔషధి.. 'సేవా భీ, రోజ్‌గార్ భీ' నినాదంతో కేంద్రం ముందుకెళ్తుందని, –జన ఔషధి కేంద్రాల ద్వారా ఉపాధి కల్పన కూడ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.–జన ఔషధి సుగమ్ మొబైల్ యాప్ ద్వారా కేంద్రాలు, మందుల రేట్లు తెలుసుకోవచ్చున్నారు. –మెడికల్ షాపుల్లో దొరికే బ్రాండెడ్ మందుల రేట్ల కంటే జనఔషధి కేంద్రాల్లోని జనరిక్ మందులపై 50 నుంచి 90% తక్కువ ధరకే మందులు లభిస్తాయని, –కరోనా సమయంలో జన ఔషధి కేంద్రాలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. –జన ఔషధి కేంద్రాల నిర్వాహకులకు ప్రోత్సాహకం రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షలకు కేంద్రం పెంచిందని, –ప్రస్తుతం జనరిక్ మెడికల్ షాపుల్లో 1700 మెడిసిన్స్ ఇస్తున్నారని, ఈ సంఖ్యను భవిష్యత్ లో మరింత పెంచుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనరిక్ మందులను




అధికంగా సేల్స్ చేసిన వారికి అవార్డ్స్ ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందచేశారు. – బయట మెడికల్ లో రూ.200 విలువ చేసే "ఐసోసర్బైడ్" మందులను కేవలం 21 రూపాయలకు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి తన ఫోన్ నుంచి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించారు. కార్యక్రమంలో స్టేట్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటి డైరెక్టర్ జి.రామ్ దాన్, నోడల్ ఆఫీసర్లు సౌరభ్ జైస్వాల్, విజయ భాస్కర్, గోపు రమణారెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశపతికి ఎమ్మెల్సీ ప్రకటనతో జనగామలో సంబరాలు

**జనగామ మార్చి 07 (ప్రజామంటలు):** ప్రముఖ కవి, గాయకులు దేశపతి శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ గా ప్రకటించడం పట్ల జనగామ జిల్లా తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో మంగళవారం జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున మేధావులు, వివిధ ఉద్యమ సంఘ నాయకులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. తెలుగు భాషకు, మాటకు, పాటకు లభించిన గౌరవంగా, ఉన్నతమైన వ్యక్తిత్వం ప్రతిభావ్యుత్పత్తులు కలగలిసిన సౌజన్యమూర్తి, సృజనశీలి, నిరంతర సామాజిక చింతనాపరులు అన్నిటికీ మించిన ఆత్మీయ హృదయులు దేశపతి శ్రీనివాస్ కు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వికాస సమితి అధ్యక్షులు పానుగంటి రామమూర్తి, ప్రధాన కార్యదర్శి నిమ్మజయపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన దేశపతి కలం గళంతో ప్రజలను ఉత్తేజపరిచారని అన్నారు. పెద్దల సభకు దేశపతిని ఎంపిక చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఒక కవి, గాయకుడు, వక్త, కళాకారునికి కేసీఆర్ ఎమ్మెల్సీ సీటు ప్రకటించడం వలన కళాకారులకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ



మాండలికాన్ని తెలంగాణ భాష సంస్కృతిని అభివృద్ధి పరచడంలోనూ ముందుంటారని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి రాష్ట్ర బాధ్యులు పానుగంటి రామమూర్తి, తెలంగాణ వికాస్ సమితి జనగామ జిల్లా సమన్వయకర్త బికోజీ, రాజ్ సంపత్, ఉపాధ్యాయ సంఘం నేతలు భూక్య వాసు అంబాటి అంజయ్య, కీమా దస్రు, బీమా తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారులతో హెూలీ వేడుకలు జరుపుకున్న జనగామ జిల్లా పెంబర్తి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు**



## బౌద్ధనగర్‌లో హెూళీ వేడుకలు

**సికింద్రాబాద్ మార్చి 07 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని బౌద్ధనగర్ లో మంగళవారం హెూలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా



ఉదయం నుంచే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన హెూలీ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ జీ.హెచ్.ఎమ్.సీ. శానిటేషన్, ఎంటమాలజీ సిబ్బందితో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కంది శ్రీకాంత్, గంగపుత్ర సొసైటీ నాయకులు పూస రాజ్ కుమార్, నవీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**రాయికల్ మండల ఇటిక్యాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న బీజేపి నియోజకవర్గ నాయకురాలు బోగ శ్రావణి. తిరుగు ప్రయాణంలో రాయికల్లో బీజెపి కౌన్సిలర్ కల్లెడ సునీత ధర్మపురి వారిని శాలువతో సత్కారించారు. పాల్గొన్న సతీష్ తదితరులు**



**జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఇటిక్యాలలో అంగడి చౌరస్తాలో స్థానిక ప్రజలతో కలిసి 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో భాగంగా చాయ్ తాగుతూ గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్న బీజేపి నాయకురాలు డా. భోగ శ్రావణి. పాల్గొన్నబీజేపీ నాయకులు, కార్యకర్తలు**



**రాయికల్ పట్టణంలో పిల్లలు ఆనందోత్సవాల మధ్య చిన్నా, పెద్ద తేడా లేకుండా ఉదయం నుంచే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, కేరింతల కొడుతూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని జరుపుకున్నారు.**

## "హనీ కిడ్స్ ప్లే స్కూల్"లో ఘనంగా జరిగిన హెూళీ పండుగ వేడుకలు.

**సికింద్రాబాద్ మార్చి 07 (ప్రజా మంటలు) :** న్యూ సిటీ కాలనీ లోని రోషిని ఎడ్యుకేషనల్ సొసైటీ వారి హనీ కిడ్స్ ప్లే స్కూల్ లో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు జరిగాయి. పిల్లలందరూ చాలా కోలాహలంగా ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుంటూ, ఆటలతో ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్ కాట్రగడ్డ వరుణ్ చౌదరి మాట్లాడుతూ పిల్లలకు వారి తల్లిదండ్రులకు హెూలీ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ చాలా పకడ్బందీగా, ఎలాంటి అవాంచనీయ పరిస్థితులు కలగకుండా స్కూల్ లో అన్ని విధాలా చర్యలు తీసుకున్నామని అలాగే ఈ కార్యక్రమం ఇంత గొప్పగా జరగడంలో క్రియాశీలక పాత్ర పోషించిన అధ్యాపక బృందం నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నేటి మహిళలే మేల్కొనాలి!



మొన్నటి ప్రీతి మరణం..రక్షిత ఆత్మహత్య వరకు మహిళలకు రక్షణ లేదన్న విషయం మనకు మరోమారు గుర్తు చేసింది. మహిళలకు అపకారం తలపెడితే..మన జీవితం అంతే సంగతి అన్న భయం కల్పించడంలో ప్రభుత్వాలు, సమాజం విఫలం అయ్యాయి. దేశం యావత్తూ ఇదే దుస్థితి నెలకొంది. నిర్భయ కేసు నుంచి నేటి వరకు అమ్మాయిలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠిన శిక్ష అనుభవిస్తారన్న భయం లేకుండా పోయింది. మహిళలు ధైర్యంగా రోడ్డెక్కలేని పరిస్థితులు నేటికీ దాపురించాయి. రోడ్డుపై తిరుగుతున్న మృగాల వల్ల వారికి రక్షణ లేకుండా పోతోంది. ఇదో రకమైతే గృహహింస, వరకట్నం వేధింపులు వంటివి ఇంకా సమిసి పోలేదు. ఆస్తిలో సమానహక్కు చట్టం సోదరుల చేతిలో అభాసుపాలవుతోంది. ఆడపిల్లలకు చట్టప్రకారం ఇవ్వాల్సిన ఆస్తిని పంచి ఇవ్వడం లేదు. ఏటా మహిళా దినోత్సవాలు జరుపుకోవడం.. అట్టహాసంగా వారిని స్మరించడం.. సన్మానించడం రివాజుగా మారింది. కానీ సమాజంలో మార్పు మాత్రం కానరావడం లేదు. జరుగుతన్న తప్పిదాలను సమీక్షించి వాటిని పరిష్కరించే చొరవ ప్రభుత్వాల్లో కానరావడం లేదు. ఈ క్రమంలో మహిళలే దండయాత్ర చేయాలి. మృగాళ్ల భరతం పట్టాలి. సామాజిక పరివర్తనకు కృషి చేయాలి. ఏటా మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. వారికి అండగా ఉండాలని, వారిని సమున్నతంగా గౌరవించుకోవాలని చెబుతుంటాం. అయినా ఏడాది పొడుగు నా రోజూ ఎక్కడో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఎపిలో దిశ చట్టం తీసుకుని వచ్చినా...ప్రత్యేక పోలీస్ స్టేషన్లు తీసుకుని వచ్చినా మార్పు కానరావడం లేదు. తెలంగాణలో షీ టీమ్స్‌తో కొంత మార్పు వచ్చింది. అయినా అఘాయిత్యాలు ఆగడం లేదు. దీనికి చట్టాలను, పాలకులను నిందించడం సరికాదు. ఎందుకంటే సమాజం కలుషితం అయ్యింది. మనుషుల్లో మానవత్వం లోపించంది. మహిళలను తల్లిగా, చెల్లిగా చూడడంతో పాటు..తన జన్మకు ఓ తల్లి కారణమన్న వివేచన మరచి మృగాళ్లు ప్రవర్తిస్తున్నారు. మన విద్యా విధానంలో లోపంతో పాటు..వారికి నైతిక విలువలతో బోధించే చదువులు కొరవడ్డాయి. దీనిని పాలకులు గమనించి నైతిక విలువలను రంగరించి పోసేలా విద్యావిధానం రూపొందించాలి. మహిళల పట్ల మంచిగా మెలిగేలా సమాజంలో మార్పులకు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. స్త్రీల పట్ల ఆరాధన భావం తల్లి భావం అన్నవి చిన్నప్పటి నుంచి అలవాటు చేయాలి. ఇంటినుంచే మహిళల పట్ల ఆరాధనా భావం అలవడేలా తల్లిదండ్రులు పిల్లలకు బోధించాలి. చదువుకన్నా ముఖ్యం సంస్కృతి అన్నది తెలిపాలి. ఇవన్నీ మృగ్యం కావడం వల్లనే, కుటుంబ వ్యవస్థ నశించడం వల్లనే మనుషులు మృగాలుగా మారుతున్నారు. మానవ సంబధాలు మరచి పోయి పశుప్రవృత్తికి లోనవుతున్నారు. ఇదో రకమైన జబ్బుగా గుర్తించాలి. ఇలాంటి వారికి కఠిన శిక్షలు అమలు చేస్తూ పోతుంటే తప్ప సమాజంలో పరివర్తన అన్నది రాదు. సమాజంలో పరివర్తన కోసం ప్రయ త్నాలు సాగాలి. నిర్భయ చట్టం కోరలు లేదన్న విషయం తెలుస్తోంది. ఆడవాళ్లపై చేయివేస్తే చేయి తెగుద్ది అన్నరీతిలో చట్టాలు ఉండాలి. అలాగే మన వేషభాషలు, సినిమాలు, సీరియళ్లు స్త్రీని కించపరిచేవిగా తప్ప గగౌరవం పెరగేలా చేయడం లేదు. భారత దేశంలో మహిళలపై లైంగిక దాడులు వెలుగు చూస్తున్న తీరు మన సంస్కృతిని దెబ్బతీసేదిగా, మహిళల పట్ల మనకున్న గౌరవాన్ని తక్కువ చేసేదిగా ఉంటోంది. మృగాళ్లుగా మారుతున్న కొందరి అసభ్య ప్రవర్తనలు మనం తలదించుకునేలా చేస్తోంది.ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపు కుంటున్నా సమాజంలో మార్పు రావడం లేదు. చిన్నపిల్లల పైనా పశు ప్రవృత్తితో వ్యవహరిస్తున్నారు. దారుణ హత్యలు, మానభంగాలు మహిళా లోకాన్ని అవమాన పరిచేలా ఉన్నాయి. మహిళల అభివృద్ధిని, ఆధిక్యాన్ని, స్వాతంత్ర్యాన్ని అంగీకరించలేని పురుషాధిక్య భావజాలం ఉన్నవారూ ఇంకా అనేకమంది ఈ సమాజంలో ఉన్నారు. వారు ఏ కాలంలో అయినా ఉంటూనే ఉంటారు. మిత్రులతో బయటకు వెళ్ళేవారు, ఆధునిక దుస్తులు వేసుకునే వారు దిగజారిపోయిన వారనీ, వారిని వేధించ డంలో తప్పులేదనే భావన ఇటీవల పెరిగిపోతున్నది.తెలియనివి, బయటకు రాని ఘటనలు ఎన్నో ఉన్నాయి. వీటన్నిటికి కారణం సంస్కారం లేకపోవడం. మన చదువుల్లో స్త్రీ పట్ల సంస్కారం, గౌరవం,ఆరాధన,ప్రేమ అన్నభావనలు లేకుండా చేయడం వల్ల ఇలాంటి పెడధోరణులు మన సమాజాంలో పెరిగాయి. వీటి గురించి పట్టించుకోక పోవడం వల్ల సమాజం పెడదోవ పడుతోంది. దీనికి కూడా మన విద్యావ్యవస్థ కారణమని చెప్పకతప్పదు. వేష భాషల గురించి మాట్లాడితే తప్పుపడుతున్న మహిళా సంఘాలు పర్యవసానాలను గమనించడం లేదు. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో సమభాగం కోసం కృషి చేస్తున్నారు. చదువు కోవడం, ఉద్యోగాలు చేయడం మాదిరిగానే అన్ని వేడుకలకూ హాజరవుతున్నారు. అయితే కాలానుగుణంగా మారని కొందరి ఆలోచనల వల్ల ఇలాంటి పెడధోరణులు వస్తున్నాయి. ఒంటరిగా వెళు తున్న యువతుల పై దుండగులు వెంటపడి అకృత్యానికి పాల్పడుతున్న ఘటనలు కూడా చూస్తున్నాం. దుండగులు నిస్సం కోచంగా యువతులపై దాడులకు పాల్పడిన తీరును తీవ్రంగా పరిగణించవలసిందే. నీచంగా ప్రవర్తించడం అన్నది పశు ప్రవృత్తికాక మరోటి కాదు. మహిళలపై అకృత్యాల దృశ్యాలను సంచలనాత్మకంగా అదేపనిగా ప్రసారం చేయడం టీవీ ఛానళ్లకు కూడా మంచి పద్ధతి కాదు. ఈ నేరాలకు మూల కారణాలు ఏమిటనే విశ్లేష ణాత్మక చర్చ సాగించి, దానికి విరుగుడు కనిపెట్టాలి. మహిళా సాధికారత సంగతేమో వారి కనీస హక్కులు మృగ్యమయ్యాయి. స్త్రీలు, విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోయింది. మహిళలపై దాడులను యథేచ్ఛగా కొన సాగిస్తూ, వారి హక్కులను కాలరాస్తూ, మహిళా సాధికారత సాధిస్తామనడం సరికాదు. భారతీయ సమాజం విలువలు కాపాడేలా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి రాజకీయంగా హక్కుల కల్పనకు పోరాడాలి. ఎన్ని చట్టాలు చేసినా మృగాళ్ల మదోన్మాదం, కుటుంబ సభ్యుల కామ దాహం, అధికారులు, సహోద్యోగుల వికృత చేష్టలు వాళ్ల పాలిట శాపాలవుతున్నాయి. దీనికి తోడు మత ఛాంద సవాదం మహిళా సమానత్వానికి మరింత హానికరంగా తయారైంది. భ్రూణ హత్యల కారణంగా దేశంలో క్షీణిస్తున్న అమ్మాయిల నిష్పత్తి ఆందోళన కలిగిస్తోంది. వీటన్నింటిని ప్రజలు, సమాజం ఆలోచన చేయాలి. నైతిక విలువలను చిన్ననాటి నుంచి బోధించే పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలి. నైతికతకు సంబంధించిన పాఠ్యాంశాన్ని తప్పనిసరిచేయాలి. అలా చేస్తూ పోతే కొంతకాలానికైనా మార్పు వస్తుందని ఆశించవచ్చు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## పెద్దమనసు

"ఈపండు కూడా తిని వెళ్లు"అని ఆఫిల్ పండు, కత్తి చేతికిచ్చింది అమ్మ.

పండును కోశాడు రవి. కత్తి పదునుగా ఉన్నవైపు తాను పట్టుకుని పిడి ఉన్నవైపు అమ్మకు అందించి భద్రపరచమన్నాడు. పండు ఒప్పులు కొన్ని అమ్మకిచ్చాడు. కత్తి పదును ఉన్నవైపు ఎదుటివారికిస్తే తీసుకోవడంలో వారికి కోసుకుంటుందని రవి ఆలోచన.

'ఎవరినీ మనం చేతలతో కానీ మాటలతో కానీ నొప్పించరాదు. పంచుకుని తినాలి' అనే సంస్కారం రవికి అమ్మ నేర్పింది. అలాంటి మంచివిషయాలు ఎన్నో అమ్మ రవికి నేర్పింది.

"ఇదిగో ఐదురూపాయలు. ఇందులో మూడు రూపాయలు నీకు. ఒకరూపాయి పొదుపు చేయడానికి. ఒకరూపాయి దానమివ్వడానికి"






అంటూ బడికి ప్రయాణ మవుతున్న గోపీకి డబ్బు ఇచ్చాడు నాన్న.

"బడికి సమయమవుతోంది. నా పేనా కనిపించడంలేదు. ఎక్కడ ఉంచానో...?" కంగారుగా వెదుకుతూ అన్నాడు శివ. మంచంలో పడు కుని ఉన్న తాత లేచి ఎక్కడెక్కడో వెదికి, పేనా తెచ్చిఇచ్చాడు. "తలనొప్పిగా ఉందని పడుకుని ఉన్నావు కదా! అంతశ్రమ తీసుకుని ఎందుకు వెదికావు తాతా?" అడిగాడు శివ. "ఎదుటివారికి మనకు చేతనైన సాయం చేయాలి. ఇందులో శ్రమ ఏముంది? ఎక్కడి వస్తువులు అక్కడే ఉంచాలి. ఎక్కడెక్కడో పెడితే వెదుక్కోవడం కష్టం"చెప్పాడు తాత.

"అలాగే తాతయ్యా !" అన్నాడు శివ.

రవి, గోపి, శివ పుస్తకాల సంచులతో బయలుదేరి, దారిలో కలుసు కున్నారు. వారు ఉన్న కాలనీ నుండి పాఠశాల కిలోమీటరు దూరంలో ఉంది. మాట్లాడుకుంటూ నడుస్తున్నారు. దారిలో ఒక కుక్క మొరుగుతూ వెంబడించింది. నడక వేగం పెంచారు. అది మొరుగుతూ దగ్గరగా వచ్చి, వాళ్ళు వెనక్కి తిరిగితే ఆగిపోతోంది. కుక్కను అదిలించి వేగంగా అడుగులు వేస్తున్నారు. ఉన్నట్లుండి కుక్క అరుపులు ఆగిపోయాయి .వెనుదిరిగి చూశారు. కుక్క రహదారిమీద కూర్చొని కాలు నాక్కుంటూ బాధగా మూల్గుతోంది. దగ్గరకెళ్లి చూశారు. కుక్కకాలులో పెద్దముల్లు దిగబడి ఉంది. రవి దాని తల నిమరసాగాడు. గోపీ ముల్లును లాగి దూరంగా విసిరేశాడు. "కుక్కలు గాయాన్ని నాలుకతో నాక్కుంటే గాయం నయమవుతుందని మాతాత చెప్పాడు"అన్నాడు శివ.

ముగ్గురూ వేగంగా నడిచి బడికి చేరుకున్నారు. వాళ్లు వెళ్లేసమయానికి బడిలో సందడి సందడిగా ఉంది. పిల్లలంతా ఆటస్థలంలో వృత్తాకారంలో కూర్చుని ఉన్నారు. వారి మధ్యలో ఆటస్థలం పిల్లలను ఆహ్వానిస్తున్నట్లుగా ఉంది. గణతంత్ర్యదినోత్సవం నాలుగురోజులు ఉంది.ఉపాధ్యాయులు ఆటలపోటీలు నిర్వహించే పనిలో ఉన్నారు. పిల్లల ఆనందం ఆకాశాన్ని అంటుతోంది.

కానీ ఒక పిల్లవాడు మాత్రం దిగులుగా కూర్చుని ఉన్నాడు. ఆటస్థలం వైపు ఆశగా చూస్తున్నాడు.ఆపిల్లవాడికి ఒక కాలు మాత్రమే ఉంది. రెండవకాలు చిన్నప్పుడు ప్రమాదంలో పోయింది. ఆపిల్లవాడి పక్కన ఊతకర్ర ఉంది. వాడి కళ్ళలో కన్నీటిపొరలు కదులు తున్నాయి.ఆపిల్లవాడి పేరు చందు. రవి,గోపి,శివ పుస్తకాలసంచులు గదిలో ఉంచారు.నేరుగా చందూ దగ్గరకు వచ్చారు.

"శుభోదయం మిత్రమా!" అంటూ చేతులు కలిపారు.

మిత్రమా! శుభోదయం, శుభ మధ్యాహ్నం ,శుభరాత్రి అనే సంబోధనలు తెలుగు మాస్టారు నేర్పారు. రవి,చందు పక్కన కూర్చున్నాడు.

కబడ్డీ ఆటకు జట్లను ఏర్పాటుచేస్తున్నారు. చదువులోనే కాక ఆట ల్లోనూ మొదటి స్థానంలో ఉండే రవి కనిపించకపోయేసరికి వ్యాయామ ఉపాధ్యాయుడు చుట్టూ చూశాడు. ఆటను చూడటానికి వృత్తాకారంలో కూర్చున్న వారి మధ్యన రవి కనిపించాడు.ఉపాధ్యాయుడు రవి దగ్గరకెళ్లాడు.

"ఏం రవీ... ఆటలపోటీల్లో పాల్గొనవా ?" అని అడిగాడు.

"దారిలో ముల్లు విరిగింది మాస్టారూ! నొప్పి ఎక్కువగా ఉంది. కాలు మోపడం కష్టంగా ఉంది."బాధగా చెప్పాడు రవి. కబడ్డీ,కోకో, కుర్చీలాట, రింగ్ బాల్,షటిల్ మొదలగు ఆటలపోటీలు, పిల్లల కేరింతల మధ్య పూర్తయ్యాయి.

చివరగా పరుగు పందెం మొదలు పెట్టారు. పరుగు పందెంలో గోపీ ప్రథమస్థానంలో నిలిచాడు. శివ ద్వితీయ స్థానంలో నిలిచాడు. రవి కుంటుతూ ప్రధానోపాధ్యాయుని దగ్గరకొచ్చాడు. "నాకూ, చందూకు ఒంటికాలుపై పరుగు పందెం పెట్టండి మాస్టారూ!" అని అడిగాడు.ఆయన ఒప్పుకున్నాడు. రవి, గోపి, శివ ప్రోత్సాహంతో చందు లేచి నిల్చున్నాడు. పీక ఊదగానే రవి, చందు ఒంటికాలుపై పరుగు మొదలు పెట్టారు. వారు చేరవలసిన గీత కొద్దిదూరంలో ఉండగా రవి కిందపడిపోయాడు. చందూ గీతను దాటాడు. ఆప్రాంతం చప్పట్లతో మార్మోగింది. "మాస్టారూ! మేము పరుగు పోటీలో గెలిచాము కదా! చందూతో పోటీపడాలని ఉంది" వ్యాయామ ఉపాధ్యాయుడితో అన్నారు గోపీ, శివ.

చందు, గోపి శివ మధ్య పరుగుపోటీ మొదలయింది.గోపీ శివ ఒంటి కాలు పై కొంతదూరం వెళ్లగానే కూలబడిపోయారు. చందూ గీతదాటి గెలిచాడు.

ఆప్రాంతం పిల్లలకేరింతలతో,చప్పట్లతో మార్మోగింది. ఆతరగతి పరుగుపందెం మొదటి విజేతగా చందును ప్రకటించారు. గోపీకి రెండవస్థానం, శివకు మూడవస్థానం దక్కాయి. చందు మనసు ఆనం దంతో నిండిపోయింది. ప్రథమస్థానంలో వచ్చినందుకు కాదు. ఒంటి కాలున్నతాను ఆటస్థలంలో ఆటలపోటీలో పాల్గొ న్నందుకు, ఆత్మ విశ్వాసంతో కల్గిన ఆనందము.

కార్యక్రమం పూర్తయ్యాక ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "మనం విహారయాత్రకు వెళ్లాలను కున్నాము కదా! అందరూ సిద్ధంగా ఉండండి.

పచ్చనిచెట్లు, మైదానాలు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, రకరకాలపక్షులు, జంతువులు కనువిందుచేస్తాయి. పురాతనకట్టడాలు, శిల్పాలు, మ్యూజియం చూడబోతున్నారు. ఇక నాలుగురోజులే ఉంది.

ఇంకా డబ్బులివ్వనివాళ్లుంటే తెచ్చివ్వండి" అన్నారు. "నేను రావడంలేదు మాస్టారూ!" అన్నాడు చందు. "అందరూ వస్తున్నారు. నీవుకూడా రావాలి" అన్నారు మాస్టారు.

"నాన్న డబ్బు లేదన్నారు మాస్టారూ! నాకు కాలులేదుగా! ఎక్కువదూరం వేగంగా నడవలేను. ఎత్తైన ప్రాంతాలు ఎక్కలేను కదా !ఎలా రాగలను?" అన్నాడు.

చందు కళ్లలో నీళ్ళు తిరుగుతున్నాయి. బాధతో గొంతు బొంగురు పోయింది. రవిలేచి "నువ్వు మా అందరితో కలిసి విహారయాత్రకు వస్తు న్నావు. మేమందరం ఒకొక్కరం పదిరూపాయలు అదనంగా ఇస్తాం! నీ ఖర్చు వస్తుంది" అన్నాడు. గోపీ లేచి "మాకు ఉన్నది రెండుకాళ్ళే. నీకు మాత్రం మా అందరికాళ్ళూ ఇస్తాం. మేమంతా నీవెంట ఉండి నడిపిస్తాం" అన్నాడు.

శివ లేచి "చందూ! నీకోసం మేము ఆమాత్రం చేయలేమా?"అన్నాడు.

పిల్లలంతా "ఔను...ఔను" అన్నారు. కార్యక్రమం ముగిసింది.

ఆ రోజు రానేవచ్చింది. విహారయాత్రకు వెళ్లడానికి పిల్లలందరూ సీతాకోకచిలుకల్లా తయారై పాఠశాలవద్దకు చేరారు. బస్సులు సిద్ధంగా ఉన్నాయి.

రవి, గోపీ, శివ ఒక వెదురు కర్రకు మధ్యన గంపను(ప్లాస్టిక్ తొట్టిని) కట్టుకుని తీసుకొచ్చారు. బస్సులో ఉంచారు.

"ఏమిటిది? ఎందుకు?" అని అడిగారు ఉపాధ్యాయులు.

"ఎక్కువ దూరం నడవవలసి వచ్చినా, ఎత్తైన ప్రాంతాలు ఎక్కాలన్నా చందూకు శ్రమ లేకుండా ఇందులో కూర్చోబెడతాం. కర్రను రెండువైపులా భుజంపై పెట్టుకుని మోసుకెడతాము"చెప్పాడు రవి.

"ఔను రవీ... ఆటలపోటీల్లో పాల్గొనడానికి కాలిలో ముల్లు విరిగింది. ఆడలేనన్నావు. చందూతో పోటీపడ్డావు. మరునాడు ఉదయమే చక్కగా నడుస్తూ పాఠశాలకు వచ్చావు. ఒక్కరోజులో అంతనొప్పి ఎలా పోయింది? చందూకోసం ఇలాచేశావు కదా!" అడిగారు ఉపాధ్యాయులు.

"ఔను మాస్టారూ! దారిలో ఒక కుక్కకు ముల్లు విరిగితే తీసేశాము. అప్పుడు నాకు ఒక ఆలోచన వచ్చింది. నాకు ముల్లు విరిగిందని అబద్ధమాడాను. అందరిలా పోటీలో పాల్గొనలేకపోతున్నానని మనసులో బాధపడుతున్న చందూను ఆటస్థలంలో పోటీకి దింపడానికే మేము ముగ్గురం అలా నాటకమాడాము. నేను పోటీలకు దూరంగా ఉండి చందూతో పోటీకి దిగాను"చెప్పాడు రవి.

పిల్లల మంచిమనసును, ఆలోచనను, ముందుచూపును,చక్కని వ్యక్తి త్వాన్ని ఎలా అభినందించాలో ఉపాధ్యాయులకు అర్థంకాలేదు. సమాజానికి పాఠాలు నేర్పుతున్న వారి నడవడికకు ఉపాధ్యాయులు ముగ్ధులయ్యారు. దూరంగా నిల్చునిఉన్న చందూను పిల్చుకుని వచ్చి మొదట బస్సు ఎక్కించారు.తర్వాత అందరూ ఎక్కి కూర్చున్నారు.

అందరిలాగే ఆటస్థలంలో ఆటలపోటీలో పాల్గొనాలనేది చందు కల. అందరితో కలిసి విహారయాత్రకు వెళ్లాలనేది చందు కోరిక. తనకోరికలను నెరవేర్చిన మిత్రులకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో చందుకు అర్థంకావడం లేదు. వారిచేతులను ఆత్మీయంగా తాకి కరచాలనం చేశాడు. చందు కళ్ళలో మెరుపులను చూసి మిత్రులమనసు ఆనందంతో నిండిపోయింది. బస్సులు మెల్లిగా కదిలాయి.

పిల్లల స్వచ్ఛమైన మనసులాగా చల్లగాలి హాయిగా తాకుతోంది. శతకపద్యాలతో అంత్యాక్షరి ప్రారంభమయింది.

ఉప్పుకప్పురంబు ఒక్క పోలికనుండు చూడచూడ రుచులజాడవేరు పురుష్యులందుపుణ్యపురుష్యులు వేరయా!

చివరి అక్షరంలోని అచ్చుతో మరోపద్యం ప్రారంభమయింది.

అంత్యాక్షరి సాగుతోంది. బస్సులు సాగిపోతున్నాయి.

–డి.కె.చదువులబాబు.
ప్రొద్దుటూరు. 9440703716.

## మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం

### మార్చి 8...అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగ స్వామ్యాన్ని పెంచడంతో పాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయలలో కొట్టు మిట్టా డుతునే ఉన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక




ఉద్యమం నేపద్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారం లోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కొంటున్నారు.1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి.

రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది.


భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది.

376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ – మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు.

కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది.

నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్ళ తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది.

స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## కలలకూ సార్థకత ఉండాలి!

ప్రతి ఒక్కరికీ కలలు కనే స్వేచ్ఛ ఉంది... పేదైనా, ధనికుడైనా, స్త్రీలైనా పురుషులైనా కలలు కంటుంటారు. అవి వాస్తవరూపం ధరించాలని శ్రమిస్తారు. అందులో తప్పు లేదు. అయితే తప్పుడు మార్గాలు ఎంచుకుంటే భంగపాటు తప్పదు. కలలను సాకారం చేసుకునేందుకు శ్రమించాలి.

కలలను కనడమే కాదు..అవి సాకారమయ్యే మార్గాలు కఠినమైనా శ్రమించాలి. 'తీవ్రమైన కృషి'...శరీరం 'ఆగు... నేను అలసిపోయాను' అంటే– 'ఇంతకంటే నా వల్లకాదు' అని మనసంటుంది. హృదయం 'నువ్వు సాధించాల్సిన లక్ష్యం అదిగో వెళ్ళు– ప్రతిభకు సానపట్టు' అంటుంది.ప్రతిభ అనేది సహజంగా వచ్చేది. నైపుణ్యం గంటలకొద్దీ శ్రమించి నప్పుడే సాధ్యం. తొంభై ఏడు శాతం ప్రజలు తమ కలల్ని విడిచి పెట్టేస్తారని, మూడుశాతమే విడిచిపెట్టకుండా సాకారం చేసుకునే పనిలో ఉంటారని అంటారు. విజయంవైపు నడవాల్సిన బాట ఏకాంతంగానే తోస్తుంది. ఒంటరిగానే నడవడం నేర్చుకోవాలి. కష్టమని పించినా అది ఎంతో విలువైనది. తప్పుడు నిర్ణయాలు, చర్యలు గాడి తప్పిస్తాయి. సాకారం చేసుకోగల శక్తి లేకుండా... భగవంతుడు మనిషికి కలలను ఇవ్వడు. పరిష్కరించుకోగలిగే సామర్థ్యం లేకుండా సమస్యనూ ఇవ్వడు! అందువల్ల ప్రతి ఒక్కరూ ధర్మపరమైన కలలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వ్యక్తిత్వాన్ని నిలబెట్టి జన్మ సార్థకతను చేసుకోవాలి. తుచ్ఛమైన ప్రేమ పేరుతో చదువులను పక్కన పెట్టడం కలను సారథకం చేసుకోవడం అని పించదు. ఏ లక్ష్యంతో అయితే సమాజాంలో అడుగుపెడతామో దానికోసం మాత్రమే మన కలలు..శ్రమా ఉండాలి. ప్రేమించిన అమ్మాయి కోసం, ప్రేమించిన అబ్బాయి కోసమే జీవితం అయితే అది సార్థకతను చేకూర్చదు.



## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొనసాగుతున్న అరెస్టుల పర్వం

### వ్యాపారవేత్త అరుణ్ పిళ్ళైని అరెస్ట్ చేసిన ఇడి

హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి అరెస్టుల పర్వం కొనసాగుతోనే ఉంది. తాజాగా .... ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అరుణ్ పిళ్ళైని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటి వరకు 11 మందిని ఈడీ అరెస్టు చేసింది. మరికొంతమందిని అరెస్ట్ చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో పిళ్లైని ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అరెస్ట్ చేశారు. రాత్రి 11 గంటలకు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అరుణ్ రామచంద్ర పిళ్ళైని ఈడీ అరెస్టు చేసింది. మద్యం కుంభకోణంలో అవకతవకలపై ఇటీవల రెండు రోజులపాటు రామచంద్ర పిళ్ళైని ఈడీ ప్రశ్నించింది. అదుపులోకి తీసుకున్నట్లుగా ఈడీ వర్గాలు వెల్లడించాయి. అరుణ్ పిళ్ళైకి చెందిన వట్టినాగులాపల్లిలో రూ .2.2 కోట్ల విలువైన భూమిని కూడా ఈడీ జప్తు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ఇప్పటి వరకూ 11 మందిని ఈడీ అరెస్ట్ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ రామచంద్ర పిళ్ళైను ఢిల్లీ మద్యంకుంభకోణంలో నిందితుడిగా పేర్కొంది. పలు దఫాలుగా రామచంద్ర పిళ్ళై ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన మీదట దర్యాప్తు సంస్థలు కీలక సమాచారాన్ని సేకరించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్లలో అరుణ్ రామచంద్ర పిళ్ళై పేరు కూడా ఉంది. ఇప్పటి వరకూ ఈ కేసులో అరెస్టైన వారిలో ఎక్కువగా హైదరాబాద్‌కు చెందిన వారే ఉండటం గమనార్హం. అరుణ్ పిళ్ళై.. ఈ స్కామ్‌లో అభిషేక్ బోయిన్‌పల్లి, సమీర్ మహేంద్రూ, విజయ్ నాయర్ తదితరులకు రామచంద్ర పిళ్ళై సహకరించారని ఈడీ భావిస్తోంది. కాగా.. ఈ వరుస అరెస్ట్‌ల నేపథ్యంలో మరోసారి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరు తెరపైకి వచ్చింది. తదుపరి అరెస్ట్ ఆమేనంటూ ప్రచారం జరుగుతోంది.

## హోళీ వేడుకల్లో బయటపడ్డ విభేదాలు

### ఎమ్మెల్యే చిరుమర్తి, మాజీ ఎమ్మెల్యే వర్గాల పోటాపోటీ

నల్గొండ,మార్చి7(ప్రజామంటలు): నకిరేకల్‌లో హోలీ వేడుకల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. హోలీ వేడుకల సందర్భంగా అధికార బీఆర్ఎస్ నేతల మధ్య విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. హోలీని పురస్కరించుకుని



నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వర్గాలు పోటాపోటీగా సంబరాలను నిర్వహించారు. ఎవరికి వారే తమ అనుచర గణంతో నకిరేకల్ పట్టణ సెంటర్లోకి రావడంతో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం ఏర్పడింది. నకిరేకల్ చౌరస్తాకు ఇరు వర్గీయులు చేరుకుని బల ప్రదర్శనకు దిగారు. హోరాహోరీగా నినాదాలు చేశారు. వేముల వీరేశం వర్గీయులు తమను హోలీ సంబరాలు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని చిరుమర్తి వర్గీయులు ఆందోళన చేపట్టారు. వీరేశం వర్గానికి డీజేలకు పర్మిషన్ ఇచ్చి తమ వర్గానికి డీజే పర్మిషన్ ఇవ్వకుండా పోలీసులు వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సమయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రెండు వర్గాలని అక్కడి నుంచి పంపించారు. నకిరేకల్ నియోజకవర్గంలో గత కొద్ది కాలం చిరుమర్తి, వీరేశం మధ్య అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయి. అనేక సందర్భాల్లో వీరిద్దరి మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ అభ్యర్థి వేముల వీరేశంపై విజయం సాధించారు. ఆ తర్వాత చిరుమర్తి బీఆర్ఎస్ లో చేరారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్‌లో చిరుమర్తి లింగయ్య, వేముల వీరేశం గ్రూప్‌లు కొనసాగుతున్నాయి.

## సాహితీ ఇన్‌ఫ్రా మోసం కేసు

### లక్ష్మీనారాయణ తనయుడు సాత్విక్ అరెస్ట్

### విదేశాలకు వెళ్లే ప్రయత్నంలో దొరికిపోయిన నిందితుడు

హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): సాహితి లక్ష్మీనారాయణ కుమారుడు సాత్విక్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదేశాలకు వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సాహితీ సాత్విక్‌ని పోలీసులు అదుపులోకి




తీసుకున్నారు. సాత్విక్ పై ఇప్పటికే సీసీఎస్ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించిన సాత్విక్‌ని పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు. సాహితీ స్కాంలో సాత్విక్ ఎ2గా ఉన్నాడు. సాహితీ ఇన్ ఫ్రా.. ప్రీ లాంచ్ ఆఫర్ పేరిట ప్లాట్లు ఇస్తామని భారీ మొత్తంలో డబ్బు సేకరించి కస్టమర్లను నిండా ముంచేసింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇప్పటికే సాహితీ ఇన్ ఫ్రా టెక్ వెంచర్స్ ఎండీ, టీటీడీ బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు గతంలోనే ఆయనపై కేసులు నమోదు చేసినట్లు గుర్తించారు. 1500 మందికి పైగా వినియోగదారుల నుంచి రూ.539 కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులోనే ఏ2 నిందితుడిగా సాత్విక్ ఉన్నారు.

## విదేశీ గడ్డపై భారత్ పరువు తీసిన రాహుల్

### దీనికి కాంగ్రెస్ సమాధానం చెప్పాల్సిందే

### బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ డిమాండ్

న్యూఢిల్లీ,మార్చి7(ప్రజామంటలు): విదేశీ భారత్ పరువు తీసిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించాలని కాంగ్రెస్ పార్టీని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారతదేశాన్ని అవమానించేలా చేశారని రవిశంకర్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటన్‌కు వెళ్ళి భారత దేశ ప్రజాస్వామ్యం, రాజనీతి, పార్లమెంటు, న్యాయ వ్యవస్థ, భద్రతలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. మన దేశంలో విదేశీ జోక్యాన్ని కోరుతున్నారన్నారు.

ఈ వ్యాఖ్యలను సమర్థిస్తారా? అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను, ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీని ప్రశ్నించారు. ఒకవేళ ఈ వ్యాఖ్యలను సమర్థించకపోతే, వాటితో తమకు సంబంధం లేదని స్పష్టం చేయాలని కోరారు. రాహుల్ గాంధీ బ్రిటన్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, యూరోపు, అమెరికా దేశాలు భారత దేశం నుంచి వ్యాపార, వాణిజ్యాలను, ఆదా యాన్ని పొందుతున్నాయని, భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు ఆ దేశాలు చేయవలసినంత చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. రవిశంకర్ ప్రసాద్ మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ బ్రిటన్‌లో ఇచ్చిన ప్రసంగాల్లో భారత దేశాన్ని అవమానించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. భారత దేశ ప్రజాస్వామ్యం, రాజనీతి, పార్లమెంటు, న్యాయ వ్యవస్థ, భద్రతలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. మన దేశంలో విదేశీ జోక్యాన్ని కోరుతున్నారన్నారు. భారత ప్రజాస్వామ్యం, రాజనీతి, పార్లమెంటు, రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థలను అవమానించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నించారని బీజేపీ తీవ్ర ఆవేదనతో నొక్కి చెబుతోందని రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు అమెరికా, యూరోపియన్ యూనియన్ జోక్యం చేసుకోవాలని రాహుల్ గాంధీ కోరడం అత్యంత బాధ్యతారహితమని, దీనిపై ఖర్గే, సోనియా గాంధీ తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను ముస్లిం బ్రదర్‌హుడ్‌తో పోల్చడాన్ని కూడా ప్రసాద్ తప్పుబట్టారు. ఆరెస్సెస్ జాతీయవాద సంస్థ అని తెలిపారు. తామంతా స్వయంసేవకులమని చెప్పుకోవడానికి గర్వపడుతున్నామన్నారు. రాహుల్ గాంధీ పూర్తిగా మావోయిస్టు ఆలోచనా విధానం కబంధ హస్తాల్లో చిక్కుకున్నారన్నారు. గతంలో రక్షణ మంత్రిగా పని చేసిన దివంగత ఏకే ఆంటోనీ అధికారికంగా చైనాపై తెలిపిన వైఖరిని రవిశంకర్ ప్రసాద్ ప్రస్తావించారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా చైనాను ఇబ్బంది పెట్టాలని మేం అనుకోవడం లేదని ఆంటోనీ గతంలో అన్నారని ప్రసాద్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఇటీవల బ్రిటన్‌లో మాట్లాడుతూ, చైనా ముప్పును విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ అర్థం చేసుకోవడం లేదని ఆరోపించిన నేపథ్యంలో ప్రసాద్ ఈ ప్రస్తావన చేశారు.

## పాలకుర్తిలో నేడు మహిళా దినోత్సవం

### మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ

### హాజరవుతున్న మంత్రి కెటిఆర్

వరంగల్,మార్చి7(ప్రజామంటలు): అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించ నున్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవాలు చేస్తారు. మంత్రి కేటీఆర్ బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేస్తారు. అనంతరం తొర్రూరు పట్టణ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కేటీఆర్ సమీక్షించ నున్నారు. ఆ తర్వాత 20 వేల మంది మహిళలతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడతారు. అలాగే అదేరోజు మహిళా దినోత్సవ కానుకగా, రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలకు రూ. 750 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళలకు చెక్కుల రూపంలో అందజేయనున్నారు. అలాగే అభయహస్తం డబ్బులను కేటీఆర్ డ్వాక్రా మహిళలకు అందిస్తారు. సభ ఏర్పాట్లు, కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ చేసే బైక్ ర్యాలీ, వివిధ ప్రారంభోత్సవాలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి తొర్రూరులో పరిశీలించారు. అనంతరం పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలతో ఏర్పాట్లపై చర్చించారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి, హెలిప్యాడ్, బహిరంగ సభాస్థలం, పార్కింగ్ స్థలాలను మంత్రి ఎర్రబెల్లి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేటీఆర్ సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. మహిళ దినోత్సవం రాష్ట్రమంతా ఘనంగా జరుపుకోవాలని అన్నారు. తొర్రూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఉత్సవాలకు మంత్రి కేటీఆర్ వస్తున్నారు ఈ ఉత్సవాలలో మొత్తం రూ. 750 కోట్ల నిధులను మహిళా దినోత్సవం కానుకగా మహిళల స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు అందిస్తున్నామన్నారు. రూ. 250 కోట్లు పట్టణ ప్రాంతాల మహిళల కోసం కాగా, రూ. 500 కోట్లు గ్రామీణ మహిళల కోసమని మంత్రి తెలిపారు. మహిళలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న అభయ హస్తం నిధులు కూడా విడుదల చేస్తున్నామన్నారు.

అలాగే రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి, 5 కోట్ల 10 లక్షలతో మొదటి విడతగా 3 వేల మందికి కుట్టు శిక్షణ ఇస్తున్నామని, విడతల వారీగా పాలకుర్తి నియోజకవర్గంలో 10 వేల మందికి కుట్టు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. అనంతరం ఈ ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి వివరించారు. కుట్టు శిక్షణ పొందిన పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 500 మంది మహిళలకు కుట్టు మిషన్లు మంత్రి కేటీఆర్ అందిస్తారని మంత్రి చెప్పారు.

## పెరిగిన మాంసం విక్రయాలు

### గొర్రెల మేత కోసం కాపరుల తంటాలు

కరీంనగర్,మార్చి7(ప్రజామంటలు): కరోనా భయాలు తగ్గడం.. మాంసాహారంతో బలం పెంచుకోవాలన్న సూచనలతో గ్రామాల్లో చికెన్, మటన్ అమ్మకాలకు గిరాకీ పెరిగింది. సండే వచ్చిందంటే మటన్ వైపు మొగ్గు చపుతున్నారు. దీంతో గొర్రెలు, మేకల మాంసానికి డిమాండ్ పెరిగింది. ఈ మాంసానికి డిమాండ్‌తోపాటు లాభాలు కూడా ఉండడంతో గొర్రెల కాపరులు గొర్రెలు, మేకల పెంపకంపై దృష్టి సారించారు. ఈ రంగంలోకి చదువుకున్న వాళ్లు కూడా వస్తున్నారు. అయితే గొర్రెలకు సరిపడా మేత లభించక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం పెరగడంతో గొర్రెలు, మేకలకు మేత కరువయ్యింది. కంచె భూములు లేకపోవడంతో అంతా సాగులోకి తెస్తున్నారు. గడిచిన ఖరీఫ్ సీజన్ నుంచి రెండుపంటలకు పుష్కలంగా నీళ్లు వస్తుండడంతో సాగుకు ఢోకాలేకుండాపోయింది. దీంతో గొర్రెలకాపరులు తమ గొర్రెలకు కాసేందుకు ఖాళీ స్థలాలు దొరకక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కూడా రాష్ట్రంలో గొర్రెలు, మేకల మాంసం ఉత్పత్తులను పెంచేందుకు రెండేళ్ల క్రితం 75 శాతం సబ్సిడీపై గొల్ల, కుర్మలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఇందులో సగం మంది లబ్దిదారులు గొర్రెలను విక్రయించు కోవడం గమనార్హం. మరో 10 వేల మంది గొల్ల, కుర్మలకు గొర్రెలు ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం వాటి ఊసెత్తడం లేదు. గతంలో ఉన్న గొర్రెలు, మేకలకు తోడు సబ్సిడీ పథకం ద్వారా ఇచ్చిన యూనిట్లతో గొర్రెలు, మేకల ఉత్పత్తి గతంలో కంటే పెరి గింది. మాంసంకు కూడా డిమాండ్ బాగా పెరిగింది. సాధా రణంగా గొర్రెలకాపరులు ఉదయమే గొర్రెలను తీసుకుని ఊరు బయటకు వెళుతుంటారు. ఎక్కడ ఖాళీ స్థలాలు, గడ్డి కనబడితే మేతకు అక్కడికి తీసుకెళుతుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు రెండుపంటలకు పుష్కలంగా నీళ్లు వస్తుండడంతో ఖాళీ స్థలాలు గొర్రెలకు మేత లభించడం లేదని గొర్రెలకాపరులు చెబుతున్నారు. మేడిగడ్డ నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు గోదావరి కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో నిండి ఉండడంతో మేత కోసం గోదావరి మీదుగా అవతలి ఒడ్డుకు వెళ్లే పరిస్థితులు లేకుండాపోయాయి. స్థానికంగా ఉండే గొర్రె కాపరులకు ఆరు బయటకు గొర్రెలను మేపడానికే అలవాటుప డ్డారు. కోళ్ల ఫారాల మాదిరిగా గొర్రెలు, మేకల ఫారాలను కూడా ఏర్పాటు చేసుకుని



గొర్రెలను పెంచాల్సి ఉంటుంది. మేతలేని కారణంగా డిమాండ్‌కు తగ్గట్లుగా మేత లేకపోవడంతో గొర్రెల కాపరులు గొర్రెలను పెంచే పరిస్థితి లేకుండాపోయింది.

స్థానికంగా కావాల్సిన ఉత్పత్తి లేకుంటే మాంసం ధరలు అమాంతం పెరిగిపోయి ప్రజలకు ఆర్థిక భారం కానున్నది. ఇప్పటికే గొర్రెలకాపరుల సంఘాలు, ఆయాసంఘాల ప్రతి నిధులు గొర్రెలకు మేత కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, ఫారం తరహా పెంపకానికి ప్రోత్సాహకాలు అందించాలని కోరడంతో జిల్లా పశు సంవర్థక శాఖాధికారులు స్పందించారు. ఫామ్ తరహాలో గొర్రెలను పెంచుతున్న తీరును పరిశీలించారు. ఈ విధా నంవల్ల గొర్రెలకు మేత పుష్కలంగా దొరకడంతో పాటు తక్కువ రోజుల్లోనే గొర్రెల్లో ఎదుగుదల ఉండి లాభాలు వస్తున్నాయి. మేతకు ప్రత్యామ్నా యంగా ఫామ్ తరహాలో గొర్రెల పెంపకంపై గొర్రెలకాపరులను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయంటున్నారు.

## అమ్మఒడి సాయం కోసం ఎదురుచూపు

సిరిసిల్ల,మార్చి7(ప్రజామంటలు): కేసీఆర్ కిట్ వంటి ప్రోత్సాహం, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో జిల్లాలో



ప్రసవాల సంఖ్య పెరుగుతోంది. కానీ అమ్మకు మాత్రం ప్రోత్సాహం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. అమ్మఒడి ప్రోత్సాహం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలపై నమ్మకం పెరుగుతోంది. గర్భిణులు, బాలింతలకు అమ్మఒడి పథకం ద్వారా ఆర్థిక సాయంలో మాత్రం జాప్యం జరుగుతోంది. బకాయిల కోసం గర్భిణిలు, బాలింతలు ఎదురు చేస్తూనే ఉన్నారు. జిల్లావ్యాప్తంగా అమ్మ ఒడి పథకం ప్రారంభమైన నాటినుంచి గర్భిణులు సేవలు పొందుతున్నారు. నాలుగు విడతలుగా అందించే సేవలకు నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. మొదటి విడతలో రూ.3 వేలు, రెండో విడతలో మగబిడ్డకు రూ.4 వేలు, ఆడబిడ్డకు రూ.5 వేలు, మూడోవిడతలో రూ.2 వేలు, నాలుగోవిడతలో రూ.3 వేలు జమచేస్తారు. అమ్మఒడితో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవాలను పోలిస్తే ప్రైవేట్ రంగంలోనే సిజేరియన్లు పెరిగాయి. ప్రసవాలు పెరుగుతున్నా ప్రోత్సాహక సక్రమంగా అందకపోవడంపై నిరాశచెందుతున్నారు.

## ఇందిరా పార్కులో హోలీ వేడుకలు

### పాల్గొన్న మంత్రి తలసాని

హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డితో పాటు



పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి తలసాని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని తలసాని పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి. ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపు కుంటున్నారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

### మహిళ కమిషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

రంగారెడ్డి,మార్చి7(ప్రజామంటలు): మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని మహిళ కమిషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు



గ్రామ రెవెన్యూలో ఉన్న కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకొస్తే అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని, మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం షీటీంలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. మహిళ కమిషన్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం కోసం 181 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని, అంతే కాకుండా ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ÷రిళిజు రోజుకు సైబర్ క్రైం పెరుగుతుందని ముఖ పరిచయాలు లేని వ్యక్తులకు తమ వ్యక్తి గత వివరాలను పంపించవద్దని సూచించారు. ప్రతి ముగ్గురు మహిళలో ఒక మహిళా వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. మహిళలు విద్య, ఉద్యోగ పరంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి లక్ష్మి కందకట్ల, కళాశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలత, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఆర్ చందన, ఏవో రవికిరణ్‌రెడ్డి, వాణి, డీన్స్,హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు వెళ్లిన మెడికో హఠాన్మరణం

### గుండెపోటుతో చికిత్స పొందుతూ మృత్యువాత

నిజామాబాద్,మార్చి7(ప్రజామంటలు): దంత వైద్య కోర్సును అభ్యసించడానికి కెనడా వెళ్లిన నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్(ఏ) గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని హఠాన్మరణం చెందింది. విదేశాల్లో నైపుణ్యాన్ని సంపాదించి ప్రజలకు సేవలను అందించాలన్న ఆమె ఆశలు అడియాశలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాపూర్(ఏ) గ్రామ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి కూతురు పూజితారెడ్డి(25) దంత వైద్య కోర్సు చదివేందుకు జనవరి 26వ తేదీన కెనడాకు వెళ్లింది. స్నేహితులతో కలిసి ఓ గదిలో ఉంటున్న ఆమెకు పది రోజుల క్రితం గుండెనొప్పి వచ్చింది. స్నేహితులు ఆమెను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె మృతదేహం సోమవారం ఉదయం మల్కాపూర్(ఏ) గ్రామానికి చేరుకోగా.. అంత్యక్రియలను నిర్వహించారు. వెంకట్‌రెడ్డికి కుమారుడు, కూతురు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. కూతురు మరణించడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబీకులు రోదించడం అక్కడున్న అందరినీ కలిచివేసింది. అంత్యక్రియల్లో సర్పంచ్ శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ శాంతా సాయిలు, బీఆర్ఎస్ నాయకులు బాగారెడ్డి, అంకల గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, గుండారం సొసైటీ చైర్మన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్

### 13న జరగాల్సిన పరీక్ష 17కు వాయిదా

హైదరాబాద్,మార్చి7(ప్రజామంటలు): తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2022 పరీక్షలు రాయబోయే అభ్యర్థులకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 13న జరగాల్సిన పరీక్ష వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఆ పరీక్షను ఈ నెల 17న నిర్వహించ నున్నట్లుగా తెలిపింది. ఈ నెల 14,15వ తేదిల్లో జరగాల్సిన



పరీక్షలు యథావిధిగా జరుగు తాయని సెట్ సభ్య కార్యదర్శి ఆచార్య మరళీకృష్ణ స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది. వివిధ సబ్జెక్టులకుగానూ టీఎస్ సెట్ కోసం 50 వేల మందికిపైగా దరఖాస్తు చేస్తున్నారు. పరీక్షల కోసం తెలంగాణలో పది పరీక్షా కేంద్రాలతో పాటు ఏపీలోని విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, విజయవాడలో 4 ఏర్పాటు చేయనున్నారు.

## మానేరులో ఈత సరదా

### ముగ్గురు యువకుల దుర్మరణం

కరీంనగర్,మార్చి7(ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. మానేరు నది పై కొత్తగా నిర్మించిన తీగల వంతెన వద్ద ఈత కోసం వెళ్లి ముగ్గురు బాలురు మృతి చెందారు. సంఘటనా స్థలంలో మరో బాలుడు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న తిమ్మాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టారు. ఈ తరుణంలో వాగులో నుంచి ముగ్గురు బాలుర మృతదేహాలను వెలికి తీశారు. మృతులను కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. హోలీ పండుగ సందర్భంగా సెలవు కావడంతో నలుగురు బాలురు కలిసి సరదాగా ఈతకొట్టేందుకు తీగల వంతెన వద్దకు వెళ్లారు. ఈ క్రమంలోనే నీటిలో మునిగిపోయినట్లుగా తెలుస్తున్నది. ప్రమాదం, మృతులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



హోలీ పండుగ సంబరాల్లో పాల్గొన్న జనగామ కౌన్సిలర్ మహంకాళి హరిచంద్ర గుప్త, బిజ్జాల నవీన్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, పజూరి జయహరి, గట్టు వెంకటేశ్వర్లు, రామిని కుమారస్వామి, బుద్ధ నరేష్, మంచన హరీష్, ఎర్రం ప్రసాద్, నాల్ల మధు.



జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో హోళి సంబరాలు ఘనంగా జరుపుకున్న మహిళలు. పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పెర్ని స్వరూప.

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

**కోరుట్ల మార్చి 7 (ప్రజామంటలు) :** తెలంగాణ సంస్కృతిలో భాగంగా కోరట్ల పట్టణం లోని బంజారానగర్ కాలనీలో బంజారాల ఆరాధ్య దైవమైయినా సేవాలాల్



మహారాజ్ 284వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కులాపెద్దలు పూల్ సింగ్ నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్, గేమ్లా నాయక్,బలరాం నాయక్, బిక్షపతి నాయక్, జీవన్, నౌసి లాల్ కాలనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెళయ్ దాము జయంతి

**మెట్పల్లి మార్చి 7 (ప్రజామంటలు) :** మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి దాము 61.వ జయంతి పురస్కరించుకొని బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే దాము విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరవరాని



అని ప్రజల మనిషిగా ప్రజల్లో ఉన్న వ్యక్తిగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,జేఎన్ సునీత వెంకట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబార్ ప్రభాకర్ సురభి నవీన్ రావు, సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్, కె.ఆర్ గణేష్, ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజిరెడ్డి, కొండ్లెపు శ్రీనివాస్, యాదగిరి బాబు, మారేపల్లి నిర్మల శ్రీనివాస్ ,శ్రీకాంత్ , మద్దిల లావణ్య ,పుల్ల సౌజన్య , వరలక్ష్మి రేగుంట రాజారెడ్డి విజయ్ తదితర బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో మహిళా ప్రజాప్రతినిధులు

**జగిత్యాల మార్చి 07 ( ప్రజామంటలు ) :** జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఎల్ ఏం చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత, జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి రాధిక సంజయ్ కుమార్, ఐసీడీఎస్,ఆశవార్కర్లు,అంగనివాడి టీచర్లు,మహిళా సంఘం సభ్యులతో హోలీ వేడుకలలో పాల్గొన్నారు ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ, హోలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్తాయన్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు, మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు, భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు, హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు,ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచార సంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు,తెలంగాణ రాష్ట్ర మరియు,జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు

# అల వైకుంఠపురం...ఇల ధర్మపురి..

◆ **భక్తజన సంద్రమైన నృసింహ క్షేత్రం**

**(రామకిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి మార్చి 07 (ప్రజామంటలు):** లక్ష్మి నృసింహస్వామి క్షేత్ర బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, మంగళ వారం నిర్వహించిన శ్రీ యోగానంద నృసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా, అపర వైకుంఠపురియై



అలరారింది. రాష్ట్రంలోని మారుమూలల నుండే గాక, రాష్టేతర ప్రాంతాల నుండి జానపదుల బృంద గానాలు, భగవన్నామ స్మరణలు, జయజయ ధ్వనాలు, మంగళ వాద్యాలు, భక్తి సంగీతాలు మమేకమై క్షేత్రంలో భక్తి పారవశ్యం అంబరాన్ని చుంబించింది. మొక్కులు చెల్లించడానికి సోమ వారం రాత్రి నుండే తరలి వచ్చిన భక్తుల, యాత్రికులతో మంగళ వారం ప్రాచీన క్షేత్రం అశేష జనసంద్రమైంది. నరసింహ శతక పద్యాలు, అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, భక్తి సంగీతాలు, హరికథా కాలక్షేపాలు, అలౌకిక ఆనం దాన్ని ఆస్వాదింపజేస్తూ, ఆధ్యాత్మిక లోకాల్లో విహరింప జేశాయి. దేవాలయాలలో గండాదీపం, వల్లుబండ, కోడె మొక్కులు, తలనీలాలు, పట్టెనామాలు, కోరమీసాలు మొక్కులను తీర్చుకున్నారు.

**బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు:**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా మంగళ వారం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం యాజ్ఞికులు చక్రపాణి వామనా చార్య, వేదపండితుల ఆధ్వర్యంలో అర్చకులు వివిధ ఆలయాలలో ఉదయాత్పూర్వంనుండి నిత్య హవన, యువాగ్ని ధ్యానం, సప్తజిహ్వా హోమం, అగ్నిజటార్ఘూట ఆధారాది పద్మాంతం యోగపీఠ హవనం, సమర్పించారు. అష్టాక్షరీ మంత్రన్యాస, ద్వాదశాక్షరీ మంత్రన్యాస హోమం, షోడశోపచార పూజలు, మూర్తి మూల మంత్ర హవనములు, నృసూక్త, పురుషసూక్త, విష్ణు సూక్త, భూసూక్త, నీలాసూక్త హవనములు, పరావార హోమములు, ఉత్సవ ప్రధాన హోమం, వ్యాహృతి హోమం, నిర్వహించారు. దేవాలయ గర్భగుడి నుండి చండ, ప్రచండాది ద్వార పాలకులకు, నృత్యమంటపస్థిత దేవతలకు నివేద నాది కార్యక్రమాలు నిర్వహించారు. అనూహ్యంగా పెరిగిన రద్దీకి అనుగుణంగా దేవస్థానంలో నిర్వహించిన అన్నదానానికి పలువురు దాతలు బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు తదితరాలను సమర్పించారు. దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా గణనీయ ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కోరిన కోర్కెలు తీర్చే యోగా నంద నారసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా గోదావరిలో స్నానాలను సుదూర ప్రాంతాలకు చెందిన అశేష భక్తులు సంప్రదాయా చరణలో భాగంగా ఆచరించారు.

# డా. దన్నపునేని వెంకట రమణ సేవలు అభినందనీయం

● **ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల మార్చి 07 (ప్రజామంటలు):** జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ప్రముఖ చిల్డ్రన్ కార్డియాక్ సర్జన్ చిన్న పిల్లలకు గుండె సర్జరీ చేయుటకు విదేశాల నుండి వారి బృందంతో విచ్చేసి తెలుగు ప్రాంత ప్రజలకు ఉచితంగా ఆపరేషన్ చేసి చిన్నపిల్లల ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్ దన్నపునేని వెంకట రమణ కు ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో భాగంగా వెలమ సంక్షేమ కళ్యాణ మంటపం లో పాల్గొని వారిని సన్మానించిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం లోనే కాకుండా ప్రపంచములో పలు ప్రాంతాల్లో విశేష సేవలు అందించడం చాలా గొప్ప విషయం. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రోత్సాహంతో తెలంగాణ లో నిమ్స్ లో పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు చేయడం గొప్ప విషయం అని అన్నారు. డా. వెంకట రమణ మాట్లాడుతూ.... వైద్యునిగా నిరుపేద ప్రజలకు సేవా చేయటం ద్వారానే వైద్యునిగా సంతృప్తి కలుగుతుందని అన్నారు. జగిత్యాలలో సైతం పేద పిల్లల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు, డిఎంహెచ్ఒ శ్రీధర్, డా. అజయ్ రెడ్డి, వెలమ సంక్షేమ మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


# "హాత్ సే హాత్ జోడో" యాత్రను విజయవంతం చేయాలి

● **ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**రాయికల్ మార్చి 07 (ప్రజామంటలు):** ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచేందుకే "హాత్ సే హాత్ జోడో" పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్రను మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువత స్వచ్ఛందంగా పాల్గొని జోడో యాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా మమత:**

రాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా తాటిపాముల మమత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంగళవారం రాయికల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మమతకు నియమాక పత్రాన్ని అందించారు.కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా మాజీ జడ్పిటిసి గోపి మాధవి ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను ఎమ్మెల్సీ సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు మ్యాకల రమేష్,



రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి, మున్ను, ఆది రెడ్డి, తాటిపాముల రవీందర్, భూమయ్య పాల్గొన్నారు.

# కార్యకర్తల బలంతోనే బిజేపి విజయాలు

● **ధర్మపురి నియోజకవర్గంలో భాజపా జెండా ఖాయం**

**గొల్లపల్లి మార్చి 07 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బలంతోనే ఆసేతు హిమాచలం ఘన విజయాలు సాధిస్తోందని ఇతర రాజకీయ పార్టీల్లా కులం మతం ప్రాంతీయ భావాలతో కాదని ధర్మపురి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ పాలక్ సురభి నవీన్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలం కేంద్రంలో బిజెపి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం అధ్యక్షతన జరిగిన బూత్ కమిటీల స్వశక్తికరన్ అభియాన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ వర్క్ షాప్ లో రాష్ట్ర శాఖ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల పటిష్టతకు ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసిగి వేసారి నరేంద్ర మోడీ నాయకత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ కోరుకుంటున్నారని ఆ దిశగా ధర్మపురి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం బూత్ కమిటీల స్వశక్తికరన్ అభియాన్ ధర్మపురి నియోజకవర్గ కోఆర్డినేటర్ రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ మంచే రాజేష్ దళిత మోర్చా రాష్ట్ర అధికార



ప్రతినిధి కాడే సూర్యనారాయణ భారతీయ జనతా మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ జిల్లా పదాధికారులు అన్ని మండ లాల పార్టీ అధ్యక్షులు కట్ట మహేష్ యాళ్ల తిరుపతిరెడ్డి సం ఘపు గంగారం గంగుల కొమురెల్లి తంగళ్ళపల్లి చక్రపాణి బెజ్జారపు లవన్ కుమార్, మేడవేణి శ్రీధర్ ప్రధాన కార్య దర్శులు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు, పార్టీ విస్తారకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో హోలీ వేడుకల్లో విషాదం

**ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతి**

**కరీంనగర్ మార్చి 07 ( ప్రజామంటలు ) :** తీగల వంతెన వద్ద మానేరు వాగులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతి. గల్లంతైన మరో బాలుడి కోసం గాలిస్తున్న తిమ్మాపూర్ పోలీసులు. వాగులో నుంచి మూడు మృతదేహాలు వెలికితీసిన పోలీసులు. మృతులు ప్రకాశం జిల్లా చీమకుర్తి కి చెందిన వారు, బాలురు తల్లిదండ్రులు హౌసింగ్‌బోర్డు లో ఉంటూ కూలీ పని చేస్తుంటారు.

### జగిత్యాల టీఎన్జీవోల

## సంఘ హెూళీ సంబరాలు

**హైదరాబాద్ మార్చి 07 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి




ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా జిల్లా ఎస్.పి. ఎగ్గడి భాస్కర్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ ని కలిసి హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్.పి. ఎగ్గడి భాస్కర్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ప్రజలకు హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలయజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఓ నాయకులు సాహెద్ బాబు, రవిందర్, రాజేందర్, మధుకర్, రాజేశం, హరి ప్రసాద్, నగేష్, విశ్వనాథం, హన్మంత రెడ్డి, యాకూబ్ పాల్గొన్నారు.

## బుగ్గారంలో ముందస్తు మహిళాదినోత్సవ వేడుకలు


**బుగ్గారం మార్చి 07 (ప్రజా మంటలు):** మండల కేంద్రంలో జరిగిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత



సురేష్, ఎల్ ఏం చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాదినేనీ రాజేందర్, ఎంపీపీ బాదినెనీ రాజమణి, సర్పంచ్ సుమలత,వైస్ ఎంపీపీ సుచేందర్, వెల్గొండ%డ%యశ్వంత్ రావుపేట్ ఎంపీటీసీలు లక్ష్మి, జిల్లా జాగృతి అధ్యక్షురాలు జమున, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత,ఆడిషనల్ డియర్డీవో సుధీర్, ఎంపిడిఓ తిరుపతి, ఐ. మోహన్ దాస్, సిడిపివో కుసుమ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అనుమతి ఉత్తర్వులు

**కరీంనగర్ మార్చ్ 07 (ప్రజామంటలు):** ఈనెల 9న కరీంనగర్ లో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను పురస్కరించుకొని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ



బహిరంగ సభకు అధికారులు అనుమతి ఇచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సభకు అనుమతి రావడంతో బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు గాను కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. జన సమీకరణ, నగరాన్ని ఇరువైపులా కాంగ్రెస్ పార్టీ జెండాలతో, తోరణాలతో అలంకరించడం, సౌండ్ రైటింగ్ తదితర అంశాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

## చింతలూర్ గ్రామాభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**రాయికల్ మార్చి 07 ( ప్రజామంటలు ) :** మండల చింతలుర్ గ్రామము లో జరిగిన వేణు గోపాల స్వామి కళ్యాణ మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.అనంతరం వేణు గోపాల స్వామి



ఆలయం వద్ద 5 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్,రైతు బంధు సమితి మండల కన్వీనర్ మోహన్ రావు,నాయకులు సురేందర్ నాయక్,పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాపు రావు,ఆలయ ఛైర్మెన్ భూమా రావు, లక్ష్మన్,సర్పంచ్ జక్కుల చంద్ర శేకర్,మాజీ సర్పంచ్ లక్ష్మి,ఉప సర్పంచ్ ప్రభాకర్ నాయక్,యూత్ అధ్యక్షులు వెంకటేష్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మాకు సకాలంలో జీతాలు ఎందుకివ్వరు?

### మంత్రులు, ఎమ్మెల్యేలకు మాత్రం ఠంచన్‌గా ఇస్తున్నారు

### ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**అమరావతి,మార్చి 07 (ప్రజామంటలు):** మంత్రులు, ఎమ్మెల్యేలకు 1వ తేదీనే జీతాలు చెల్లిస్తున్నారని, మరి ఉద్యోగులకు 1వ తేదీనే ఎందుకు జీతాలు వేయడం లేదని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు సమయానికే పెన్షన్ ఇస్తున్నారని, ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేయమంటే మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఏ హామీ ఇచ్చినా లిఖిత పూర్వకంగానే ఇవ్వాలని బొప్పరాజు డిమాండ్ చేశారు. మంత్రుల కమిటీ ఏం చెబుతుందో చూస్తామని, అప్పటివరకూ కార్యాచరణ యథావిధిగా కొనసాగుతుందని బొప్పరాజు ప్రకటించారు. ఉద్యోగ సంఘాలకు, ప్రభుత్వానికి మధ్య వార్ నడుస్తూనే ఉంది. సమస్యలను పరిష్కరించాలని, సీపీఎస్ ను అమలు చేయాలంటూ చాలా రోజులుగా ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగ సంఘాలు ఉద్యమబాట పట్టాయి. ఈనెల 9 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నట్లు ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులకు వేతన వెతలు ప్రారంభమయ్యాయి. జీతం చేతికి ఎప్పుడు అందుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విడతలవారీగా జమ చేస్తుండడంతో కొందరి ఖాతాల్లో పడే సరికి నెల ముగిసిపోతోంది. కొన్నిశాఖల్లో పనిచేస్తున్న వారికి రెండు నెలలు గడిచి మూడో నెల ముగింపునకు వస్తున్నా ఇంకా వేతనం అందని పరిస్థితి ఏర్పడింది. పనిచేసిన కాలానికి జీతాలివ్వండి మహాప్రభో అని వారు అడుక్కోవాల్సి వస్తోంది. అయినా ప్రభుత్వంనుంచి స్పందన లేకపోవడంతో వారంతా అప్పులపాలవుతున్నారు. వాటిని సకాలంలో చెల్లించలేక మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. ఈ అంవాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదని బొప్పరాజు అన్నారు.

## బిజెపితో పొత్తు ఉన్నా.. మైనార్టీలకు అన్యాయం చేయలేదు

### పేదరికం తొలగించేందుకే మైనార్టీ కార్పొరేషన్ పెట్టాం

### పాదయాత్రలో ముస్లిం పెద్దలతో భేటీ అయిన లోకేశ్

**చిత్తూరు,మార్చి 07 (ప్రజామంటలు):** బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడు కూడా టీడీపీ ప్రభుత్వంలో ఏనాడూ మైనార్టీ సోదరులపై దాడులు జరగలేదని యువనేత లోకేశ్ అన్నారు. మైనార్టీలను ఇబ్బంది పెట్టలేదని తెలిపారు. మైనార్టీల్లో పేదరికం ఉండకూడదు అనే లక్ష్యంతో టీడీపీ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలోని పీలేరు నియోజవర్గంలో 37వ రోజు పాదయాత్ర ను లోకేష్ మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కలికిరి ఇందిరమ్మనగర్ విడిది కేంద్రం వద్ద ముస్లీం ప్రతినిధులతో యువనేత లోకేశ్



ముఖాముఖి నిర్వహించారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనార్టీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ముస్లీంలకు రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య లాంటి పథకాలు అమలు చేసింది టీడీపీ అని గుర్తుచేశారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధికి నిధులు కేటాయించామన్నారు. షాదిఖానాలు ఏర్పాటు, ఖబర్‌స్తాన్‌లు అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించింది టీడీపీ అని చెప్పుకొచ్చారు. ఇమామ్‌లు, మౌజామ్లకు గౌరవ వేతనం ఇచ్చామని యువనేత అన్నారు. జగన్ ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని మోసం చేశారని విరుచుకుపడ్డారు. ఉప ముఖ్యమంత్రిగా అంజాద్ బాషా ఉండి కూడా మైనార్టీలకు న్యాయం జరగడం లేదన్నారు. జగన్ రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దు చేశారని మండిపడ్డారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లోన్ ఇవ్వలేదన్నారు. జగన్ పాలనలో మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని.. అబ్దుల్ సలాంను వేధించి కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకునేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదు ఆస్తులు కాపాడుకోవడానికి పోరాడిన ఇబ్రహీంను నడి రోడ్డు మీద చంపేశారన్నారు. హాజీరా అనే ముస్లిం యువతిని అత్యాచారం చేసి చంపేశారని... ఏళ్ళు గడుస్తున్నా ఆమె కుటుంబానికి న్యాయం జరగలేదని తెలిపారు. పలమనేరుకు చెందిన మిస్బా అనే అమ్మాయిని వైసీపీ నేత వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారన్నారు. డాక్టర్ అవ్వాలని కోరుకున్న మిస్బాని వైసీపీ నేతలు అన్యాయంగా చంపేశారని ఆరోపించారు. ఇన్ని ఘటనలు జరిగితే మైనార్టీ కమిషన్ చైర్మన్ ఈక్బాల్ అహ్మద్ ఖాన్ ఏమి చేశారని.. ఒక్క ఘటనపైన కూడా స్పందించలేదని లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఏటా తప్పని తాగునీటి కొరత

**చిత్తూరు,మార్చి 07 ( ప్రజామంటలు ) :** రాయలసీమ జిల్లాల్లో ఏటా వేసవిలో తాగునీటి కొరత తలెత్తడం ఆనవాయితీగా మారింది. ట్యాంకర్లు ఏర్పాటు చేసి చుట్టుపక్కల ప్రాంతాల నుంచీ తాగునీటి సరఫరా చేసి తాత్కాలికంగా నెట్టుకుని రావడం మినహా శాశ్వత ప్రాతిపదికన సమస్యను పరిష్కరించే ప్రయత్నాలే జరగడంలేదు. తాగునీటి సమస్య గ్రామాల్లో తీవ్రం అవుతోంది. వేసవికి ముందే ట్యాంకర్ల కోసం జనం పడిగాపులు కాస్తున్నారు... పలు పల్లెల్లో తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డెక్కుతున్నారు. అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. వ్యవసాయ బోరుబావుల్లో కూడా నీటిమట్టం పడిపోవడంతో తాగునీటి అవసరాలకు పూర్తిగా రవాణాపైనే ఆధారపడాల్సివస్తోంది. ప్రభుత్వం, దాతలు సమకూర్చిన ట్యాంకర్ల ద్వారా ప్రస్తుతం దూరప్రాంతాల నుంచీ తాగునీటిని సరఫరా చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా సాగు, తాగునీటి పథకాలు పెండింగులో వుండడమే దీనికి కారణం. హంద్రీ-నీవా, గాలేరు-నగరి పథకాలు పూర్తయితే తప్ప కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళ్ళపల్లి, పీలేరు, చంద్రగిరి, జీడీనెల్లూరు, పూతలపట్టు, చిత్తూరు, నగరి నియోజకవర్గాల్లో జనం దాహార్తి తీరదు. వీటిలో హంద్రీ-నీవా పథకం మొదటి దశ పూర్తయినా నీరు పొలాలకు, ఇళ్ళకు చేరే పరిస్థితి సమీప భవిష్యత్తులో కనిపించడం లేదు. కాలువల నుంచీ నీటిని చెరువులు, రిజర్వాయర్లకు మళ్ళించే వ్యవస్థ ఇంకా రూపుదిద్దుకోలేదు. గాలేరు-నగరి పథకం గురించి ఇప్పట్లో మాట్లాడేదేమీ లేదు. జిల్లాకు చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ఈ పథకాలను సకాలంలో పూర్తి చేయించి జిల్లాలో ఏటా వేసవిలో తలెత్తే తాగునీటి ఎద్దడి శాశ్వతంగా కనుమరుగు చేయాల్సిన అవసరముంది. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ఐదు లక్షల మంది తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. పలమనేరు నియోజకవర్గంలోని గ్రామాల్లో నీటి ఎద్దడి తారాస్థాయికి చేరుకుంది. తంబళ్ళపల్లి నియోజకవర్గం పరిస్థితి దారుణంగా వుంది. చిత్తూరు, చంద్రగిరి, పూతలపట్టు తదితర నియోజకవర్గాల్లో కూడా తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న గ్రామాలు వున్నాయి. గ్రామస్తుల రోజువారీ అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. దానికి తోడు ట్యాంకరు వచ్చినప్పుడే నీరు పట్టుకోవాలంటే పనులకు వెళ్ళడానికి ఇబ్బందిగా మారింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# సాంకేతికతలో లింగ సమానత్వం

నేటి ఆధునిక స్త్రీ పురుషునితో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నప్పటికీ ,చాలా దేశాల్లో స్త్రీలకు పురుషులతో సమానంగా అవకాశాలు ,గౌరవం లభించడం లేదు. స్త్రీలను ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం లేదా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహిస్తారు . ప్రారంభంలో వివిధ దేశాలలో మహిళా దినోత్సవం వేరువేరు తేదీలలో ఆచరించేవారు. రష్యాలో ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకునేవారు .మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో మహిళలందరూ యుద్ధ కాలంలో ఆహార కొరత తగ్గించాలని, శాంతి నెలకొల్పాలని విప్లవాన్ని చేపట్టారు. ఆ హక్కుల పోరాటంతో రష్యా జార్ చక్రవర్తి జార్జ్ నికోలస్ రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో రష్యా మహిళలకు ఓటు హక్కు లభించింది .ఇప్పుడు మనం ఉపయోగించే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది జరిగింది మార్చి 8వ తేదీన. 1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుండి అన్ని దేశాల్లో మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఒక్కో సంవత్సరం ఒక్కో నేపథ్యంతో నిర్వహిస్తున్నారు. 2023లో "సాంకేతికతలో లింగ సమానత్వం" అనే థీమ్ తో నిర్వహిస్తున్నారు. ప్రకృతిలోని నీరు, భూమి, ఆకాశాన్ని స్త్రీస్వరూపంగానే భావిస్తాం. వివాహ సమయంలో కూడా అరుంధతి నక్షత్రం చూపుతారు. అది ఒక స్త్రీకి భారతీయ సంస్కృతి ఇచ్చిన స్థానం.కానీ మన దేశంలో ఇందుకు భిన్నంగా పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి . మహిళలపై లైంగిక దాడు లు నిత్య కృత్యాలుగా మారాయి. మహిళా రక్షణ చట్టాలు ఎన్ని చేసినా, కట్నం కోసం,కామం కోసం మహిళలని హింసిస్తున్న వార్తలు రోజు మనం వింటూనే ఉన్నాం. భారతదేశం మహిళలకు ఏ మాత్రం సురక్షితమైనది కాదని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై దాడులు జరుగుతున్నప్పటికీ మనదేశంలో ఇటీవలి కాలంలో విచ్చలవిడి తనం, బరితెగింపు, క్రూరత్వం ఎక్కువైంది. మనస్మృతిలోని "న స్త్రీ



స్వాతంత్ర మర్హతి" అనే ఒక్క వాక్యాన్ని పట్టుకొని ఇప్పటికీ స్త్రీకి స్వేచ్ఛకు అర్హురాలు కాకుండా స్వేచ్ఛను, స్వాతంత్రాన్ని ఇవ్వడం లేదు . ఇప్పటికీ మహిళ రెండవ పౌరురాలుగా ,పురుషుని ఆస్తిగానే పరిగణించ బడుతున్నది. మహాభారతంలోని అనుశాసనిక పర్వంలో కూతురు కొడుకుతో సమానమని భీష్ముడు అంటాడు. కానీ పూర్వ కాలం నుండి స్త్రీని ఏదో భారంగా,బావిలో కప్పలా, వంటింటి కుందేలుగా , కుటుంబ సభ్యులకు, పిల్లలకు సేవకురాలుగా మాత్రమే చూస్తున్నారు. ప్రాశ్చాత్య మహిళలతో పోల్చితే భారతీయ మహిళలు వెనకబడినట్లు పలు గణాంకాలు తెలియజేస్తున్నాయి.భారత దేశంలో ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని గత ప్రభుత్వాలు చేసిన కృషి ఫలితంగా అక్షరాస్యతలో అభివృద్ధి చెందడం వలన ఇప్పటి పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉన్నా, ఇంకా ఎంతో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అక్షరాస్యత, కుటుంబ, సమాజ మరియు ప్రభుత్వ తోడ్పాటు వల్ల పలు రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నా శాస్త్ర సాంకేతిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నది. అందుకు యావత్ పురుష ప్రపంచం మహిళలకు తోడ్పాటునందించాలి.

బొల్లం బాలకృష్ణ,కరీంనగర్
9989735216

### మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి

## వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరించిన మాధవానంద స్వామి

**సంగారెడ్డి మార్చి 07 (ప్రజామంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి వార్షికోత్సవ వేడుకలు మే 17 నుండి వారణాసిలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రంగంపేట మదనానంద స్వామి ఆశ్రమంలో పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి కరకములములచే కరపత్రమును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం.బి.బి.ఎస్. అధ్యక్షులు దోర్భల కృష్ణమూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి ఘణపురం రాంప్రసాద్ శర్మ, కోశాధికారి యలమంచిలి రామకృష్ణ శర్మ, ఉపాధ్యక్షులు జోషి సత్యనారాయణ శర్మ, రాజనాల వెంకటేశ్వరశర్మ, కన్వీనర్ మహదేవ్ బట్ల లక్ష్మణ శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి సిరిసిల్ల రాంప్రసాద్ శర్మ, ప్రచార కార్యదర్శి యలమంచిలి చంద్రశేఖర్ శర్మ, ముఖ్య సలహాదారు నెమ్మాని విష్ణుమూర్తి శర్మ, కార్యనిర్వాహక సభ్యులు దోమిడాల విశ్వనాథ శర్మ, నిమ్మరాజు చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవానంద స్వామి ఎంబిబిఎస్ కార్యనిర్వహక సభ్యులందరికీ ఆశీ: పూర్వక మంత్రాక్షితలు అందజేశారు. వారణాసిలో నిర్వహించబోయే వార్షికోత్సవ వైదిక ఉత్సవాల్లో స్వామీజీని పాల్గొనవలసిందిగా కోరుతూ ఆహ్వానపత్రాన్ని అందజేశారు.





### జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి

## హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల మార్చి 07 (ప్రజామంటలు):** ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హెూళీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... హెూళీ




వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని ప్రశాంత వాతావరణంలో హెూళీ పండుగలు వేడుకలు జరుపుకోవాలని సూచించారు. హెూళీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు, కాలువల దగ్గర జాగ్రత్త వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హెూళీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో డీ.ఎస్పీ. లు ప్రకాష్, రవీంద్రరెడ్డి, సి.ఐ.లు, ఎస్సై పాల్గొన్నారు.

## పూజలందుకుంటున్న తల్లి బిడ్డ శిల్పం

- భీముని పాదం జలపాతంను అభివృద్ధి చేయాలి
- చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ మార్చి 07 (ప్రజామంటలు):** పూజలందుకుంటున్న తల్లి బిడ్డ శిల్పమని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. జనగామలో పలు విషయాలను ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక జలపాతాలు పర్యాటక ప్రాంతాలుగా ప్రసిద్ధి చెందాయి. అందులో భీముని పాదం జలపాతం ఒకటి. ఈ జలపాతం కింద తల్లి బిడ్డల శిల్పం స్థానిక గిరిజనులచే పూజలు అందుకుంటున్నది. మహబూబాబాద్ లోని గూడూర్ మండలం సీతానగరం గ్రామం లో జలపాతం ఉంది. సుమారుగా 35 అడుగుల ఎత్తు నుండి జలపాతం కిందికి దూకుతుంది. ఈ జలపాతం వెనుక వైపు కొండ పడగ రాయి కింద ఈ తల్లి బిడ్డల శిల్పం పూజలు అందుకుంటున్నది. అరుదైన ఈ శిల్పంతో పాటు నాగదేవత, శివలింగం ఇతర కాకతీయుల కాలం నాటి శిల్ప శకలాలు కనిపిస్తాయి. మహిళ ఔన్నత్యాన్ని తెలిపే ఈ శిల్పానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి భీముని పాదం జలపాతంను అభివృద్ధి చేయాలని రత్నాకర్ రెడ్డి కోరారు.







### వానకొండయ్య

## లక్ష్మీ నరసింహా స్వామి వారి కళ్యాణం

### పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్ శివలింగయ్య

### కోలాటం ఆడుతూ, చిడతలు వాయిస్తూ, డప్పు కొడుతూ, ఉత్సాహం నింపిన మంత్రి

### పట్టు వస్త్రాలు సమర్పించి, తలంబ్రాలు సమర్పించిన మంత్రి

**జనగామ మార్చి 07 (ప్రజామంటలు):** ప్రజలందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు వానకొండయ్య జాతర కు మంచి ప్రాశస్త్యం వుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ ప్రాంతం చారిత్రాత్మకమైనది. హెూళీ పండుగ ప్రారంభం అయ్యి ఉగాది వరకు జరిగే జాతర ఇది లక్ష్మీ నరసింహ స్వామి వారు మహిమాన్వితులు వారి ఆశీస్సులతో ఎమ్మెల్యే అయిన... మంత్రిని అయిన సీఎం కెసిఆర్ నేతృత్వంలో మన ప్రాంతంలో ఆలయాలను



అభివృద్ధి చేస్తున్నాం. అందులో భాగంగానే భక్తుల సౌలభ్యం కోసం ఘాట్ రోడ్డు నిర్మించాం. పాలకుర్తి నియోజకవర్గాన్ని నభూతో నభవిష్యత్ అనేలా... అభివృద్ధి చేస్తున్నాం. మరోసారి అందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## వేగంగా విస్తరిస్తున్న హెచ్3ఎన్2 వైరస్

- చిన్న పిల్లలు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలి
- కోవిడ్ జాగ్రత్తలే పాటించాలి
- గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు

**సికింద్రాబాద్, మార్చి 07 ( ప్రజామంటలు ) :** వేగంగా విస్తరిస్తున్న హెచ్3 ఎన్ 2 వైరస్ పట్ల ఆందోళన చెందే అవసరం లేకున్నప్పటికీ, జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు , వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎక్కువ కేర్ తీసుకోవాలని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన వెలుగు తో మాట్లాడుతూ... స్వైన్ ఫ్లూ కు సబ్ వేరియంట్ గా ఉన్న ఇన్ఫ్లూయింజా వైరస్ ఇది అని అన్నారు. హెచ్3 ఎన్ 2 వైరస్ సోకిన వారికి గొంతునొప్పి, జ్వరం వచ్చి, రెండు, మూడు రోజుల్లో తగ్గిపోయినప్పటికీ దగ్గు మాత్రం కొన్ని వారాల పాటు ఉంటుందన్నారు. వీరికి బెడ్ రెస్ట్ అవసరమని, ఓరల్ ఫ్లూయిడ్స్, పారాసిటమల్ టాబ్లెట్స్ తీసుకుంటే



సరిపోతుందని, యాంటీబయాటిక్స్ వాడవద్దన్నారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యేంత సీరియస్ నెస్ ఉండదన్నారు. దీనికి కోవిడ్ వైరస్ రాకుండా పాటించి నటువంటి ముందుజాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందన్నారు. మాస్కు ధరించడం, శానిటైజర్ వాడటం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలన్నారు. ఒక్క వైరస్ వచ్చాకా దానికి సబ్ వేరియంట్స్ వస్తూనే ఉంటాయని, కాని ఇది వేగంగా వ్యాప్తి చెందుతూ, కొంత డిఫరెంట్ గా ఉందని ప్రొ.రాజారావు వివరించారు.

## రుణ మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి

**పీలేరు,మార్చి 07 ( ప్రజామంటలు ) :** ఈ ఏడాది మార్చి చివరిలోగా మంజూరైన రుణాలను లబ్దిదారులకు చెల్లించి లక్ష్యాలు పూర్తి చేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం పీలేరు ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన బ్యాంకర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ మేనేజర్లు తమకిచ్చిన రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. విద్య, వ్యాపార, గృహ నిర్మాణ, కార్ల కొనుగోళ్ల కోసం కూడా రుణాలను మంజూరు చేయాలని చెప్పారు. డి.ఆర్.డి.ఎ డిపిఎం లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 10,05,064 స్వయం సహాయక సంఘాలకు రూ.830.98 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాల పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.733.52 కోట్లు రుణాలుగా అందించినట్లు చెప్పారు. సమావేశంలో పీలేరు ఎంపిడిఓ మురళీమోహన్ రెడ్డి, పీలేరు భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, వెలుగు ఏపిఎం లక్ష్మణ్‌రెడ్డి పాల్గొన్నారు.



## సీక్వెల్.. ప్రకటించిన పా.రంజిత్!

విభిన్న కథాంశాలతో సినిమాలు రూపొందిస్తుంటారు పా.రంజిత్. చిన్న హీరో అయినా.. సూపర్ స్టార్ అయినా.. ఆయన సినిమాలో కథే హీరో. రజనీకాంత్ లాంటి పెద్ద హీరోతో కబాలి, కాలా లాంటి సినిమాలు రూపొందించి ప్రేక్షకులను ఆయన ఆశ్చర్యపరిచారు. తాజాగా మరో సినిమాను రంజిత్ ప్రకటించారు. తొలిసారిగా తన సినిమాకు సీక్వెల్ చేస్తున్నట్లు పా.రంజిత్ ప్రకటించారు. రెండేళ్ల కిందట కరోనా సమయంలో నేరుగా ఓటీటీలో విడుదలై, సూపర్ హిట్ అయిన 'సార్పట్ట పరంపర'కు సీక్వెల్ తీస్తున్నట్లు వెల్లడించారు. 'సార్పట్ట రౌండ్ 2' అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ చిత్రాన్ని థియేటర్‌లోనే రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 'కతర్ బషా ఎంద్ర ముతురమలింగమ్' అనే సినిమా చేస్తున్న ఆర్య.. అది పూర్తి కాగానే సార్పట్ట సీక్వెల్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారు. పా.రంజిత్ కూడా ప్రస్తుతం విక్రమ్ తో 'తంగళన్' సినిమా చేస్తున్నారు. 19వ శతాబ్దంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. షూటింగ్ చివరిదశలో ఉన్న ఈ సినిమాను వేసవిలో ప్రేక్షకులు ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఆర్య ప్రధాన పాత్రలో నటించిన 'సార్పట్ట పరంపర'ను పా.రంజిత్ తెరకెక్కించారు. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ లో విడుదలై సంచలనం సృష్టించింది. ప్రైమ్‌లో అత్యధిక వ్యూయర్‌షిప్ సాధించిన సినిమాగా అప్పట్లో సరికొత్త రికార్డు నెలకొల్పింది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్, ఆర్య నటన, పా.రంజిత్ టేకింగ్ ప్రేక్షకులను కట్టిపడేశాయి.

# వెంకటేశ్ సినిమాకు ఫిక్స్ అయిన రుహానీ

చిలసౌ సినిమాతో తన నటనతో అందరినీ ఆకట్టుకున్న రుహాని శర్మ కెరీర్ అంత దూకుడు లేకపోయినా చేస్తున్న సినిమాలు మాత్రం భారీవే అవుతున్నాయి. చిలసౌ తర్వాత హిట్ డర్టీ హరి సినిమాల్లో నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత నూటొక్క జిల్లాల అందగాడు సినిమాలో దర్శనమిచ్చింది. రీసెంట్‌గా హర్ చాప్టర్ 1 సినిమాకు సైన్ చేసిన రుహాని శర్మ లేటెస్ట్ గా విక్టరీ వెంకటేష్ సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఈమధ్య యువ కథానాయికలు కూడా సీనియర్ స్టార్స్ తో జత కట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.ఒకప్పుడు అలా చేస్తే కెరీర్ గ్రాఫ్ పడిపోతుందని అనుకునే వారు కానీ సీనియర్ స్టార్స్ తో చేస్తే ఆ కంఫర్ట్ జోన్ వేరే అని పసిగట్టారు. రీసెంట్ గా శృతి హాసన్ కూడా ఓ పక్క ప్రభాస్ తో సలార్ చేస్తూనే బాలకృష్ణతో వీర సింహా రెడ్డి చిరుతో వాల్తేరు వీరయ్య సినిమా చేసింది. ఇదేవిధంగా రుహాని శర్మ కూడా వెంకటేష్ సినిమాకు సైన్ చేసింది. వెంకటేష్ సీరియస్ యాక్షన్ తో వస్తున్న సైంధవ్ సినిమా ఫస్ట్ లుక్ టీజర్ తోనే షాక్ ఇచ్చారు. శైలేష్ కొలను తన మార్క్ మూవీగా ఈ సైంధవ్ ని తెరకెక్కించాలని ఫిక్స్ అయ్యాడు. సైంధవ్ సినిమా మెడికల్ మాఫియా నేపథ్య కథతో వస్తుందని తెలుస్తుంది. సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ ఉంటారని తెలుస్తుండగా అందులో ఒకరుగా రుహాని శర్మ ఫిక్స్ అయ్యింది. మరో ఇద్దరు హీరోయిన్స్ ఎవరన్నది తెలియాల్సి ఉంది. అయితే ఉండటానికి ముగ్గురు హీరోయిన్స్ ఉన్నా సినిమాలో రొమాన్స్ ఉండదట. సినిమా మొత్తం సీరియస్ మోడ్ లోనే ఉంటుందని.. వెంకటేష్ ఈ తరహా పాత్ర చేసి చాలా రోజులు అవుతున్న కారణంగా సైంధవ్ దగ్గుబాటి ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ అందిస్తుందని అంటున్నారు. వెంకటేష్ లో మరో కోణం అదే సీరియస్ యాంగిల్ కూడా సైంధవ్ తో బయట పెడతారని తెలుస్తుంది. సైంధవ్ సినిమా పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతుంది. సీనియర్ హీరో వెంకటేష్ తో శైలేష్ కొలను పెద్ద స్కెచ్చు వేసినట్టు అనిపిస్తుంది.








## ఫలానా అబ్బాయి .. ఫలానా అమ్మాయి

నాగశౌర్య, మాళవిక నాయర్ జంటగా అవసరాల శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఫలానా అబ్బాయి – ఫలానా అమ్మాయి'. ఈ మూవీ టైటిల్ సాంగ్‌ను సోమవారం విడుదల చేశారు. 'ఫలానా అబ్బాయి .. ఫలానా అమ్మాయి ఇవాళే కలిశారు తొలిసారిగా' అంటూ సాగే ఈ పాటను కళ్యాణి మాలిక్ కంపోజ్ చేశారు. 'కనులకీ కనులు కవిత రాసెనుగ.. మనసుతో మనసు కలుపుకోగా.. ఒకరిని ఒకరు చదువుతూ మురిసిపోయారు గమ్మత్తుగా' అంటూ తేలికైన పదాలతో లోతైన భావాన్ని పలికించేలా భాస్కరభట్ల రవికుమార్ లిరిక్స్ రాశారు. ఈ మెలోడియస్ సాంగ్‌ను నూతన మోహన్‌తో కలిసి కళ్యాణి మాలిక్ పాడారు. హీరోహీరోయిన్స్ మధ్య పరిచయం ఎలా ఏర్పడింది.. వాళ్ల ప్రయాణం ఎలా సాగింది అనే విషయాలను తెలుపుతూ సాగే పాట ఇది. లిరికల్ వీడియోలో శౌర్య, మాళవిక కెమిస్ట్రీ ఆకట్టుకుంది. టీజీ విశ్వప్రసాద్, దాసరి పద్మజ కలిసి నిర్మించిన ఈ చిత్రం మార్చి 17న విడుదల కానుంది.



## బాలయ్య సినిమాలో విలన్ గా బాలీవుడ్ హీరోయిన్

అఖండ, వీరసింహా రెడ్డి సినిమాలతో నందమూరి బాలకృష్ణ వరుస విజయాలు సొంతం చేసుకొని జోరు మీదున్నారు. ఇప్పుడు ఆయన అనిల్ రావిపూడితో సినిమాకు రెడీ అవుతున్నారు. కామెడీ, ఫ్యామిలీ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న అనిల్ బాలయ్యతో తన మార్కు కామెడీకి తోడు మాస్ సినిమాను ప్లాన్ చేశాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలో బాలయ్య తన వయసుకు తగ్గట్టుగా తండ్రి పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. యువ నటి శ్రీలీల ఆయన కూతురు పాత్రను పోషించనుంది. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటించనుంది. షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో విలన్ పాత్రకు ఎవ్వరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. చిత్రంలో బాలయ్యతో ఢీ కొట్టే విలన్‌గా బాలీవుడ్ భామ నోరా ఫతేహి నటిస్తున్నట్లు సమాచారం. గతంలో నోరా 'బాహుబలి' సినిమాలో 'మనోహరి' పాటలో నర్తించింది. అనిల్ చెప్పిన కథకు నోరా అంగీకరించినట్టు తెలుస్తోంది. నోరా పాత్ర నెగటివ్ షేడ్స్ తో కూడి పవర్ ఫుల్ గా ఉంటుందట. కాగా, ఈ చిత్రాన్ని త్వరలోనే సెట్స్ పైకి తీసుకెళ్లి దసరా కానుకగా విడుదల చేయాలని అనిల్ భావిస్తున్నాడు.



## మీ అందరి అభిమానం మరువలేనిది

### హ్యాపీగా ఉన్నానంటూ బిగ్‌బి సందేశం

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ప్రాజెక్ట్ కే సినిమా షూటింగ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ప్రమాదవశాత్తు గాయపడ్డ విషయం తెలిసిందే. ఒక యాక్షన్ సీన్ చిత్రీకరిస్తున్న టైంలో ప్రమాదం జరిగి అమితాబ్ పక్కటెముకలకు గాయమైంది. ప్రమాదం జరిగిన అనంతరం అమితాబ్ ను గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం అమితాబ్ ముంబైకి పయనమయ్యారు. అమితాబ్?కు రెండు నుంచి నాలుగు వారాలు బెడ్? రెస్ట్? అవసరమని తర్వాత షూటింగ్ లో పాల్గొనచ్చని వైద్యులు సూచించారు. అయితే, తాజాగా అమితాబ్ బచ్చన్ సోషల్ మీడియా ద్వారా తన హెల్త్ అప్ డేట్ పంచుకున్నాడు. అభిమానులందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. 'నా ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేసినవాళ్లందరికీ కృతజ్ఞతలు. మీ ప్రేమ, ప్రార్థనలకు నేను పొంగిపోయాను. మీ వల్లే నేను హ్యాపీగా ఉన్నా. ఇప్పుడిప్పుడే నా ఆరోగ్యం కుదుటపడుతోంది. పూర్తిగా కోలుకోవడానికి ఇంకా కొంత సమయం పట్టొచ్చు. డాక్టర్లు సూచించిన వాటిని జాగ్రత్తగా ఫాలో అవుతున్నా. కొన్నాళ్లు విశ్రాంతి అవసరం. నావల్ల చాలా పనులు ఆగిపోయాయి. అన్ని పరిస్థితులు మెరుగుపడి డాక్టర్ సూచించిన తర్వాత ముందుకు సాగుతా. అందరికీ హోలీ శుభాకాంక్షలు. త్వరలో కలుద్దాం' అంటూ తన హెల్త్ అప్ డేట్ గురించి పోస్ట్ చేశారు.

## దూసుకొస్తున్న కాజల్ అగర్వాల్


### లేడీ ఓరియెంటెడ్ పాత్రతో దూకుడు

కాజల్ పనైపోయిందని అంతా భావిస్తోన్న సమయంలో శ్రియ తరహాలో దూసుకోస్తుంది. ఏదో భాషలో ఛాన్స్ అందుకుని సర్ ప్రైజ్ చేస్తుంది. ఇప్పుడు ఏకంగా లేడీ ఓరియేంటెడ్ సినిమాతోనే ముందుకొస్తుంది. సక్సెస్ అయితే తెలుగు నిర్మాతలు అమ్మడితో ఈ తరహా ప్రయత్నాలు చేయడానికి అవకాశం ఎక్కువగానే ఉంది. చందమామ కాజల్ అగర్వాల్ కి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. 'సీత' తర్వాత ఒక్క హిట్ లేదు. 'మోసగాళ్లు' సినిమా తెలుగులో ఫ్లాప్ అయితే..తమిళ్ లో నటించిన మూడు నాలుగు చిత్రాలు కూడా అదే వరుసలో నిలిచాయి. అయినా ఆ ఫ్లాప్ లతో సంబంధం లేకుండా అమ్మడికి ఏకంగా లేడీ ఓరియేంటెడ్ చిత్రంలోనే నటించే అవకాశం వచ్చింది. అదీ తమిళ చిత్రసీమ అమ్మడికి ఆ రకమైన పెద్ద పీట వేసింది. ఇండియన్ –2 కంటే ముందుగానే 'ఘోస్టీ' అనే సినిమాకు సంతకం చేసింది. కాజల్ ప్రధాన పాత్రలో కళ్యాణ్ తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా చాలా కాలం క్రితమే షూటింగ్ సహా అన్ని పనులు పూర్తిచేసుకుంది. గతేడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకున్నారు. కానీ అనివార్య కారణాల వల్ల ఆలస్యమైంది. అయితే ఇప్పుడీ చిత్రాన్ని ఈనెల 17న రిలీజ్ చేస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన సినిమా ఇది. ఇందులో కాజల్ ద్విపాత్రాభినయం చేస్తుంది. పోలీస్ పాత్రలో...మరో పాత్రలో సినిమా నటిగా కనిపించనుంది. కాజల్ కి డ్యూయల్ రోల్ పోషించడం ఇదే తొలి అనుభవం. అందులోనూ లేడీ ఓరియేంటెడ్ చిత్రంలో ఇలాంటి పాత్రలు పోషించడం పట్ల ఎ÷–జగైట్ అవుతుంది. మరి ఎలా? మెప్పిస్తుందన్నది చూడాలి. స్టార్ హీరోల సరసన అవకాశాలు తగ్గిన తర్వాత కాజాల్ కోలీవుడ్ పైనే దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అక్కడే బిజీ అయింది. ప్రస్తుతం అక్కడ మూడు సినిమాలు చేస్తోంది. అందులో బిగ్ ప్రాజెక్ట్ 'ఇండియన్–2'. శంకర్ దర్శకత్వం వహిస్తోన్న సినిమాపై చాలా ఆశలే పెట్టుకుంది. సక్సెస్ అయితే కాజల్ జోరు మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉంది.



## 'విడిపోదాం..రా' అంటున్న వెంకీ మామ!

"అప్పుడు నేను చేసింది 'కలిసుందాం.. రా అయితే ఇప్పుడు చేసింది 'విడిపోదాం..రా అని నవ్వులు పూయించారు విక్టరీ వెంకటేశ్ . రానా దగ్గుబాటితోపాటు ఆయన నటించిన 'రానా నాయుడు' సిరీస్ గురించి ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 10న 'నెట్‌ఫ్లిక్స్' ఓటీటీలో విడుదల కానుంది. ఈ సందర్భంగా వెంకటేశ్, రానా సిరీస్ విషయాలను చెప్పుకొచ్చారు. "నేను నటించిన తొలి వెబ్ సిరీస్ ఇది. రానా నాయుడు' నాకు కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. దీనితో చాలా విషయాలు నేర్చుకున్నా. రానాతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆనందంగా ఉంది. కెరీర్‌లో ఇప్పటి వరకూ పోషించని పాత్రను పోషించా. రెగ్యులర్ రోల్స్‌కు భిన్నంగా సవాల్ విసిరే పాత్ర ఇది. రానాతో కలిసి నటించాలనే నా కల ఈ సిరీస్‌తో నెరవేరింది. కొన్ని సినిమాల్లోని పాత్రలు, ఆ పాత్రలు పోషించిన వారిని చూసి 'ఇలాంటి క్యారెక్టర్ మనకెప్పుడు వస్తుంది' అని అనుకుంటూ ఉండేవాణ్ని. ఆ అవకాశాన్ని ఈ సిరీస్ ఇచ్చింది" అని అన్నారు. రానా దగ్గుబాటిమాట్లాడుతూ "నాకు, బాబాయ్‌కి ఇలాంటి కథ చాలా కొత్త. ఆయనతో కలిసి నటించిన తొలి సన్నివేశం ఇంకా గుర్తుంది. అది మర్చిపోలేని అనుభూతి. ఇందులో మంచీ చెడూ రెండు షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తా. భర్తకు భార్యతో, తండ్రికి కొడుకుతో.. ఇలా కుటుంబమంతా వివాదాలే. ఇలాంటి ఎమోషన్స్ ఉన్న కాన్సెప్ట్‌తో సినిమా చేయడం చాలా కష్టం. ఈ సిరీస్‌లో కనిపించే ఫ్యామిలీని బయట చూడడం కష్టం. వెబ్‌సిరీస్‌ల్లో ఇప్పటి వరకూ రాని కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలనే 'రానా నాయుడు' ఎంపిక చేసుకున్నా. ముంబైలో ఉండే రాజకీయవేత్తలు, పెద్ద వ్యాపారవేత్తలు సినీ ప్రముఖులకు సమస్య వస్తే దాన్ని పరిష్కరించే వ్యక్తిగా నేను కనిపిస్తా. ఎవరికీ అవసరం ఉన్నా నాకే కాల్ చేస్తారు" అని అన్నారు.



## అమెరికాలో ఎన్టీఆర్ అభిమానుల సందడి

### పులి బొమ్మ టీ షర్ట్‌తో ఫోటో విడుదల

'ఆర్.ఆర్.ఆర్' సినిమా ఆస్కార్ బరిలో వుంది., జూనియర్ ఎన్టీఆర్ హైదరాబాద్ నుండి బయలుదేరి అమెరికా చేరుకున్నాడు. అమెరికాలో అడుగుపెట్టిన దగ్గర నుండి అభిమానులతో సందడి చేస్తున్నాడు ఎన్టీఆర్. చాలామంది అభిమానులు ఎన్టీఆర్ దగ్గరకి వచ్చి 'జై ఎన్టీఆర్ అని స్లోగన్స్ ఇచ్చారు. అభిమానులతో తన అనుభవాలను పంచుకున్నాడు ఎన్టీఆర్. 'నేను మీ ఋణం తీర్చుకోలేను. మీరు నా మీద చూపిస్తున్న ఈ 'ప్రేమ' ని ఎన్నటికీ మరువలేను. మళ్ళీ జన్మ అంటూ ఉంటే మీలాంటి అభిమానులను పొందడానికి ఇలాగె పుట్టాలని కోరుకుంటున్నాను,' అని చెప్పాడు ఎన్టీఆర్. ఆ తరువాత మీకు నేను ఏమిచ్చినా ఋణం తీరదు. 'అందుకని మీ అందరికి శిరస్సు వంచి పాదాభివందం చేస్తున్నాను' అని చెప్పగానే, అభిమానులు అందరూ 'జై ఎన్టీఆర్' అంటూ స్లోగల్స్ ఇచ్చి, నువ్వు మాకు బ్రదర్ లాంటివాడివి అన్నారు. వెంటనే ఎన్టీఆర్ కూడా అవును మీ అందరూ బ్రదర్స్ అని చెప్పాడు. ఆ తరువాత ఎన్టీఆర్ అభిమానాలు అందరినీ కలిసి, అమెరికా లో కూడా తన పాపులారిటీ ఈమాత్రం తగ్గలేదు, ఇంకా పెరిగింది అని చెప్పకనే చెప్పాడు. 'ఆర్.ఆర్.ఆర్' తరువాత ఎన్టీఆర్ గ్లోబల్ స్టార్ అయిపోయాడని, అతని పేరు తెలియని తెలుగు వాడే కాదు, ఇతర భాషల వాళ్ళు కూడా అతని అభిమానులు అయిపోయారని చెప్తున్నారు. ఒక టి.షర్ట్ వేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ ఆ షర్ట్ వెనకాల పులి బొమ్మ ఉండటం యాదృచ్ఛికం కాదేమో. ఎందుకంటే ఎన్టీఆర్ ని అందరూ యంగ్ టైగర్ అని అంటూ వుంటారు కదా, అందుకేనేమో పులి బొమ్మ వున్న షర్ట్ వేసుకొని ఫోటో సాంఘీక మాధ్యమాల్లో పెట్టాడు. రాజమౌళి దర్శకత్వం చేసిన ట్రిపిల్ ఆర్ నుండి 'నాటు నాటు' పాట ఆస్కార్ రేస్ లో వుంది. అలాగే ఈ సినిమా కూడా వుంది.





PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com